www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

శుక్రవారం, 17.05.2024, హైదరాబాద్ | సంపుటి: 2, సంచిక: 216


## బీపీఈడీ, డీపీఈడీ కోర్సుల్లో ప్రవేశాల గడువు పొడిగింపు

**ఈనెల 25 వరకు పొడిగింపు ■ వెల్లడించిన టీఎస్ పీసెట్- 2024 కన్వీనర్**



విశాలభారతి,స్టేట్ బ్యూరో: రాష్ట్ర వ్యాప్తంగా వ్యాయామ విద్యా కళాశాలల్లో 202425 విద్యా సంవత్సరంలో బీపీఈడీ, డీపీఈడీ కోర్సుల్లో ప్రవేశానికి శాతవాహన యూనివర్సిటీ నిర్వహిస్తున్న టీఎస్ పీసెట్ 2024 రిజిస్ట్రేషన్ , అలాగే దరఖాస్తులను సమర్పించుకునేందుకు ఈ నెల 25 వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా పొడగించడం జరిగినదని టీఎస్ పీసెట్ 2024 కన్వీనర్ ప్రో . రాజేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు . బీపీఈడీ కోర్స్ చేయాలనుకునే అభ్యర్థులు డిగ్రీ పూర్తయిన అభ్యర్థులతో పాటు డిగ్రీ ఫైనల్ సెమిస్టర్ పరీక్షలు రాసిన విద్యార్థులుకూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు .అలాగే డీపీఈడీ కోర్సుల్లో ప్రవేశం కోసం ఇంటర్ పూర్తిచేసిన అభ్యర్థులతో పాటు ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు రాసిన అభ్యర్థులు సహితం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ రెండు కోర్సుల్లో దరఖాస్తు చేసుకునేందుకు ఇకపై ఎలాంటి గడువు పెంపు వుండదని కన్వీనర్ స్పష్టం చేసారు .

## పైసలు ఎట్లా?



- ఆదాయమార్గాలు పెంచండి
- పన్ను వసూళ్లు సక్రమంగా జరగాలి
- అలసత్వం వద్దు
- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

వివరాలు 2లో

## భాగ్యనగరంలో ముంచెత్తిన వాన

**■ వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ■ మరో 5 రోజులు వానలు ■ భారీగా ట్రాఫిక్ జామ్**

విశాలభారతి,స్టేట్ బ్యూరో: హైదరాబాద్‌లో భారీ వర్షం కురిసింది. తెలంగాణలో రాగల 5 రోజులపాటు ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షా లు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. తెలంగాణలోని పలుచోట్ల భారీ వర్షా లు కురుస్తున్నాయి. గురువారం సాయంత్రం హైదరాబాద్‌లో భారీ వర్షంతో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. గచ్చిబౌలి, కూకట్‌పల్లి, నిజాంపేట్, హైదర్‌నగర్, బాచుపల్లి, బోయిన్‌పల్లి, మారేడుపల్లి, బేగంపేట్, ప్యారడైజ్, చిలకలగూడ, అల్వాల్, జవహర్‌నగర్, మల్కాజిగిరి, నేరేడ్‌మెట్, నాగారం, కుత్బుల్లాపూర్, చింతల్, షాపూర్‌నగర్, గాజులరామారం, సూరారం, బహదూర్‌పల్లి, షేక్‌పేట, రాయదుర్గం, పంజాగుట్ట, బోరబండ, రెహమత్‌నగర్, ఉప్పల్ తదితర ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తోంది. రోడ్లపైకి వర్షపు నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.



## సీఏఏ రద్దు ఎప్పటికీ జరగదు

- ఎస్పీ, కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తున్నాయి
- ఆ చట్టాన్ని తొలగించడం అసాధ్యం
- సీఏఏను రద్దు చేయాలని ఇండియా కూటమి కుట్ర
- ప్రధాని నరేంద్రమోడీ



విశాలభారతి,నేషనల్ బ్యూరో: సీఏఏ అమలు ప్రక్రియను వేగవంతం చేసిన కేంద్ర ప్రభుత్వం తొలి విడతలో 14 మందికి భారత పౌరసత్వం మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఈ చట్టానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు చేస్తున్న వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్ర మోడీ స్పందించారు. కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలపై ధ్వజమెత్తారు. ''భారత్‌కు వచ్చిన శరణార్థులకు సీఏఏ ద్వారా పౌరసత్వం కల్పించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. దేశ విభజన, ఇతర కారణాలతో దేశంలో చాలా ఏళ్లుగా శరణార్థులు ఇక్కడ జీవిస్తున్నారు. ఆ బాధితులకు కేంద్రం సీఏఏ ద్వారా పౌరస్వతం కల్పిస్తోంది. కానీ, ఎస్పీ, హస్తం పార్టీ ఈ చట్టంపై అసత్యాలు ప్రచారం చేస్తున్నాయి. ఉత్తరప్రదేశ్‌తో పాటు దేశవ్యాప్తంగా అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయి'' అని ప్రధాని దుయ్యబట్టారు. యూపీలోని అజంగఢ్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోదీ ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు.

### అలా ఎన్నటికీ జరగదు..

''అధికారం సాధిస్తే సీఏఏను రద్దు చేసేందుకు ఇండియా కూటమి యోచిస్తోంది. కానీ, అది ఎన్నటికీ జరగదు. ఈ చట్టాన్ని తొలగించడం అసాధ్యం. వారంతా మోసగాళ్లు (ప్రతిపక్ష నేతలను ఉద్దేశిస్తూ). మతోన్మాద మంటల్లో దేశం కాలిపోయేలా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు''అని మోదీ ప్రతిపక్షాలపై పరోక్షంగా తీవ్ర విమర్శలు గుప్పించారు. కాగా.. సీఏఏ చట్టం ప్రకారం.. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి సత్వరమే భారత పౌరసత్వాన్ని ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం నిబంధనల్ని రూపొందించిన సంగతి తెలిసిందే. 2014 డిసెంబరు 31 కంటే ముందు ఈ మూడు దేశాల నుంచి భారత్‌కు వచ్చిన హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలకు ఇవి వర్తిస్తాయి.

## హింస జరుగుతుంటే ఏం చేశారు?

వివరాలు 2లో

## పండితుల అప్‌గ్రేడేషన్ చేయాలి

వివరాలు 2లో




# పైసలు ఎట్లా?

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రాష్ట్ర ఆదాయం పెంచేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని, పన్నుల ఎగవేత లేకుండా కఠిన చర్యలు చేపట్టాలని హెచ్చరించారు. వార్షిక లక్ష్యానికి అనుగుణంగా ఆదాయం పెరిగేందుకు అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. అవసరమైన సంస్కరణలు చేపట్టాలని ఆదేశించారు. శాఖాపరమైన లొసుగులు లేకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని ఆదేశించారు. రాష్ట్రానికి ప్రధానంగా ఆదాయం తెచ్చిపెట్టే వాణిజ్య పన్నులు, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, ఎక్సైజ్, మైనింగ్ విభాగాల అధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు సచివాలయంలో సమావేశమయ్యారు. గత ఏడాది వచ్చిన ఆదాయం ఆశాజనకంగా లేదని ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై ప్రతి నెలా ఆదాయ పెంపును సమీక్షించుకోవాలని అధికారులను అప్రమత్తం చేశారు. బడ్జెట్లో పొందుపరిచిన వార్షిక లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఏ నెలకానెలా మంత్లీ టార్గెట్ ను నిర్దేశించుకొని రాబడి సాధించేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా రాష్ట్రానికి రాబడి తెచ్చిపెట్టే జీఎస్టీ ఎగవేత లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. జీఎస్టీ కలెక్షన్ పెంచేందుకు పక్కాగా ఫీల్డ్ ఇన్స్పెక్షన్, ఆడిటింగ్ జరగాలని సూచించారు. జీఎస్టీ ఎగవేతదారులు ఎంతటివారైనా ఉపేక్షించకుండా, నిక్కచ్చిగా పన్ను వసూలు చేయాలని ఆదేశించారు. వాణిజ్య శాఖలో ఇంతకాలం జరిగిన పొరపాట్లు పునరావృతం కావద్దని, జీఎస్టీ రిటర్న్ పేరిట వెలుగులోకి వస్తున్న అవినీతి అక్రమాలకు తావు లేకుండా వ్యవహరించాలని అధికారులను హెచ్చరించారు. గత ఆర్థిక సంవత్సరంలో ఎన్నికల సీజన్లో మద్యం అమ్మకాలు, విక్రయాలు ఎక్కువగా జరిగినా లక్ష్యానికి అనుగుణంగా ఆదాయం పెరగకపోవటానికి కారణాలను సీఎం ఆరా తీశారు. అక్రమంగా మద్యం రవాణా, పన్ను ఎగవేత లేకుండా కట్టుదిట్టంగా చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. హైదరాబాద్తో పాటు రాష్ట్రంలో అన్ని చోట్ల భూములు, స్థిరాస్తుల రేట్లు భారీగా పెరిగాయి. కానీ అదే స్థాయిలో రెవిన్యూ రాబడుల్లో రిజిస్ట్రేషన్లు, స్టాంపుల ద్వారా వచ్చే ఆదాయం పెరగలేదని ఈ సందర్భంగా చర్చ జరిగింది. చాలా చోట్ల భూముల మార్కెట్ విలువకు, వాస్తవ క్రయ విక్రయాల రేట్లకు పొంతన లేకపోవటం ప్రధాన కారణమనే చర్చ జరిగింది. గత ప్రభుత్వం 2021లో భూముల విలువను, రిజిస్ట్రేషన్ ఛార్జీలను పెంచింది. ఇప్పటికీ చాలాచోట్ల భూముల మార్కెట్ విలువకు, క్రయ విక్రయ ధరలకు భారీ తేడా ఉంది. నిబంధనల ప్రకారం ఏడాదికోసారి భూముల మార్కెట్ విలువను సవరించాల్సి ఉంటుంది. ఈ ధరల సవరణకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఎక్కడెక్కడ, ఏయే ప్రాంతాల్లో ధరలను సవరించాలి,
వ్యవసాయ భూములు, ఖాళీ స్థలాలు, ప్లాట్లు, అపార్ట్మెంట్లు.. వేటికి ఎంత సవరించాలనేది శాస్త్రీయంగా నిర్ధారణ జరగాలని, రిజిస్ట్రేషన్ స్టాంపుల విభాగం నిబంధనలను పక్కాగా పాటించాలని సీఎం చెప్పారు. రాష్ట్ర రాబడి పెంపుతో పాటు స్థిరాస్థి, నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించేందుకు వీలుగా భూముల మార్కెట్ ధరల సవరణ జరగాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే స్టాంప్ డ్యూటీ ఎంత మేరకు ఉంది.. తగ్గించాలా.. పెంచాలా.. అనేది కూడా అధ్యయనం చేయాలని సూచించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉద్యోగుల కొరత లేకుండా సర్దుబాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే చాలాచోట్ల అద్దె భవనాల్లో ఉన్నాయని, రిజిస్ట్రేషన్లకు వచ్చే వాళ్లు ఇప్పటికే చెట్ల కింద నిలబడే ఉంటున్నారని చర్చకు వచ్చింది. పబ్లిక్ యుటిలిటీకి సేకరించిన స్థలాలను గుర్తించి కొన్నిచోట్ల అధునాతనంగా మోడల్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు నిర్మించాలని, అందుకు సన్నాహాలు చేయాలని సీఎం చెప్పారు. సామాన్యులకు, చిన్న చిన్న నిర్మాణాలకు ఇసుక కొరత రాకుండా చూడాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇసుక ద్వారా వచ్చే ఆదాయం పెరగాలంటే అక్రమ రవాణాను, లీకేజీలను ఎక్కడికక్కడ అరికట్టాలని ఆదేశించారు

# హింస జరుగుతుంటే ఏం చేశారు?

- ఇంటెలిజెన్స్ సమాచారం ఇవ్వలేదా?
- ఎందుకు కంట్రోల్ చేయలేకపోయారు
- ఏపీ అల్లర్లపై ఈసీ తీవ్ర ఆగ్రహం
- సీఎస్, డీజీపీకి మందలింపు




**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఏపీలో ఈ నెల 13న (సోమవారం) పోలింగ్, అనంతరం జరిగిన హింసాత్మక ఘటనలపై కేంద్ర ఎన్నికల సంఘం సీఎస్, డీజీపీలకు నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సీఎస్ జవహర్ రెడ్డి, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సీఈసీ ఎదుట గురువారం హాజరయ్యారు. రాష్ట్రంలో పలుచోట్ల జరిగిన హింసాత్మక ఘటనలపై వారు వివరణ ఇచ్చారు. వీరితో పాటు నిఘా విభాగాధిపతి కుమార్ విశ్వజిత్ సైతం ఉన్నారు. మాచర్ల, నరసరావుపేట, చంద్రగిరి, తాడిపత్రిల్లో పోలింగ్ రోజు, అనంతరం హింస చెలరేగడంపై ఎన్నికల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పరిస్థితిని ఎందుకు అదుపు చేయలేకపోయారని నిలదీసిన ఈసీ.. దీనికి బాధ్యులు ఎవరంటూ ప్రశ్నించింది. హింసాత్మక ఘటనలు జరిగిన తర్వాత ఏం చర్యలు తీసుకున్నారో పూర్తి వివరణ ఇవ్వాలని ఇరువురి ఉన్నతాధికారులను బుధవారం ఆదేశించిన నేపథ్యంలో గురువారం వీరు ఎన్నికల సంఘం ఎదుట హాజరయ్యారు.

### ఇదీ జరిగింది

రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 13న పోలింగ్ సందర్భంగా అనంతరం కూడా పల్నాడు, తాడిపత్రి, తిరుపతి, మాచర్ల ప్రాంతాల్లో భారీగా హింస చెలరేగింది. టీడీపీ, వైసీపీ వర్గాలు ఒకరికొకరిపై రాళ్లు, కర్రలతో దాడులు చేసుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో పెట్రోల్ బాంబులు, బాణాసంచాతోనూ దాడులు జరిగాయి. ఈ క్రమంలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. తిరుపతిలో చంద్రగిరి నుంచి టీడీపీ అభ్యర్థిగా ఉన్న పులివర్తి నానిపై వైసీపీ కార్యకర్తలు మంగళవారం దాడికి పాల్పడ్డారు. అక్కడ స్ట్రాంగ్ రూంల పరిశీలనకు వెళ్లిన ఆయన తిరిగి వస్తున్న సమయంలో దాడి చేశారు. రాళ్లు, ఆయుధాలతో దాడి చేయగా.. నాని, ఆయన భద్రతా సిబ్బందికి కూడా గాయాలయ్యాయి. వైసీపీ శ్రేణులను చెదరగొట్టేందుకు నాని భద్రతా సిబ్బంది రెండు రౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపారు. అనంతరం అక్కడికి చేరుకున్న టీడీపీ శ్రేణులు ప్రతి దాడికి దిగాయి. దీంతో ఉద్రిక్త పరిస్థితి తలెత్తింది. అటు, పల్నాడు జిల్లాలోని మాచర్ల, కారంపూడిలోనూ ఉద్రిక్తతలు చెలరేగాయి. అలాగే, అనంతపురం జిల్లా తాడిపత్రిలోనూ టీడీపీ, వైసీపీ కార్యకర్తల ఘర్షణలతో హింస చెలరేగింది. ఓ సీఐకు సైతం గాయాలయ్యాయి. ఈ క్రమంలో ఈ ఘటనలన్నింటిపైనా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కేంద్ర ఎన్నికల సంఘం సీఎస్, డీజీపీలకు సమన్లు జారీ చేసింది. ఇద్దరూ వ్యక్తిగతంగా వచ్చి వివరణ ఇవ్వాలని ఆదేశించింది. దీంతో గురువారం వారు ఎన్నికల సంఘం ఎదుట హాజరై వివరణ ఇచ్చారు.

### ఈసీ తీవ్ర ఆగ్రహం..

దాదాపు 25 నిమిషాల పాటు వీరు కేంద్ర ఎన్నికల సంఘం అధికారుల ఎదుట వివరణ ఇచ్చినట్లు తెలుస్తోంది. పల్నాడు, తాడిపత్రి దాడులు, చంద్రగిరిలో ఏకంగా ఓ పార్టీ అభ్యర్థిపైనే దాడి చేయడం.. అటు, శ్రీకాకుళం నుంచి ఇటు కర్నూలు వరకూ జరిగిన హింసాత్మక ఘటనలపై ఈసీ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ముందుగానే ఆదేశించినా.. అధికారులు ఉదాసీనంగా వ్యవహరించారని మండిపడినట్లు సమాచారం. ముందస్తుగా ఇంటెలిజెన్స్ సమాచారాన్ని ఏ విధంగా క్రోడీకరించుకున్నారో.? దానికి తగిన ఏర్పాట్లు కూడా తమ దృష్టికి రాలేదని ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

# ఈడీ జోక్యం తగదు

- మనీ ల్యాండరింగ్ కేసులో ప్రత్యేక కోర్టు విచారణకు స్వీకరిస్తే ఈడీ జోక్యం అనవసరం
- సుప్రీంకోర్టు కీలక తీర్పు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



మనీలాండరింగ్ కేసుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు ప్రక్రియకు సంబంధించి సుప్రీం కోర్టు గురువారం కీలక ఉత్తర్వులు వెలువరించింది. మనీలాండరింగ్ ఫిర్యాదుపై ప్రత్యేక కోర్టు విచారణకు స్వీకరించిన తర్వాత ఆ కేసులో నిందితుడిని ఈడీ అధికారులు అరెస్టు చేయకూడదని వెల్లడించింది. ఒకవేళ సదరు నిందితుడిని కస్టడీలోకి తీసుకోవాలంటే దర్యాప్తు సంస్థ ప్రత్యేక కోర్టు అనుమతి తీసుకోవాల్సిందేనని స్పష్టం చేసింది. ''పీఎంఎల్ఏ చట్టం సెక్షన్ 44 కింద దాఖలైన మనీలాండరింగ్ ఫిర్యాదులను ప్రత్యేక కోర్టు విచారణకు స్వీకరిస్తే గనుక.. ఆ కేసుల్లో నిందితుడిగా చూపించిన వ్యక్తిని సెక్షన్ 19 కింద అరెస్టు చేసే అధికారం ఈడీకి ఉండదు. ఈ కేసులో ప్రత్యేక కోర్టు జారీ చేసిన సమన్లకు నిందితుడు న్యాయస్థానం ఎదుట హాజరైతే దాన్ని కస్టడీలో ఉన్నట్లుగా పరిగణించకూడదు. ఒకవేళ తదుపరి విచారణ కోసం ఆ వ్యక్తిని ఈడీ కస్టడీకి తీసుకోవాలనుకుంటే.. అప్పుడు దర్యాప్తు సంస్థ ప్రత్యేక కోర్టులో దరఖాస్తు చేసుకోవాలి. దీనిపై న్యాయస్థానం విచారణ జరుపుతుంది. ఈడీ కారణాలతో కోర్టు సంతృప్తి చెందితేనే కస్టోడియల్ విచారణకు అనుమతినిస్తుంది'' అని సుప్రీంకోర్టు ధర్మాసనం వెల్లడించింది. మనీలాండరింగ్ కేసుల్లో ఈడీ స్వాధీనం చేసుకున్న మెటీరియల్ ఆధారంగా ఓ వ్యక్తి నేరానికి పాల్పడ్డాడని దర్యాప్తు సంస్థ విశ్వసిస్తే అప్పుడు సెక్షన్ 19 కింద నిందితుడిని అరెస్టు చేసే అధికారం ఉంటుంది. అయితే, అరెస్టుకు గల కారణాలను ఈడీ సదరు వ్యక్తికి వీలైనంత త్వరగా తెలియజేయాల్సి ఉంటుంది.

## బీపీఈడీ, డీపీఈడీ కోర్సుల్లో ప్రవేశాల గడువు పొడిగింపు

- ఈనెల 25 వరకు పొడిగింపు
- వెల్లడించిన టీఎస్ పీసెట్-2024 కన్వీనర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో;**

రాష్ట్ర వ్యాప్తంగా వ్యాయామ విద్యా కళాశాలల్లో 202425 విద్యా సంవత్సరంలో బీపీఈడీ, డీపీఈడీ కోర్సుల్లో ప్రవేశానికి శాతవాహన యూనివర్సిటీ నిర్వహిస్తున్న టీఎస్ పీసెట్ 2024 రిజిస్ట్రేషన్ , అలాగే దరఖాస్తులను సమర్పించుకునేందుకు ఈ నెల 25 వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా పొడగించడం జరిగినదని టీఎస్ పీసెట్ 2024 కన్వీనర్ ప్రో . రాజేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు . బీపీఈడీ కోర్స్ చేయాలనుకునే అభ్యర్థులు డిగ్రీ పూర్తయిన అభ్యర్థులతో పాటు డిగ్రీ ఫైనల్ సెమిస్టర్ పరీక్షలు రాసిన విద్యార్థులుకూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు .అలాగే డీపీఈడీ కోర్సుల్లో ప్రవేశం కోసం ఇంటర్ పూర్తిచేసిన అభ్యర్థులతో పాటు ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు రాసిన అభ్యర్థులు సహితం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు . ఈ రెండు కోర్సులో దరఖాస్తు చేసుకునేందుకు ఇకపై ఎలాంటి గడువు పెంపు వుండదని కన్వీనర్ స్పష్టం చేసారు .

# విద్యుత్ కొనుగోళ్లపై విచారణ

### రంగంలోకి దిగిన ఎంక్వైరీ కమిషన్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అక్రమాలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. అందులో భాగంగా తాజాగా విద్యుత్ కొనుగోళ్లకు సంబంధించిన అవినీతి, అక్రమాలపై దృష్టిసారిస్తోంది. విద్యుత్ శాఖలో జరిగిన అవినీతిపై విచారణకు జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి అధ్యక్షతన జ్యుడీషియల్ కమిషన్ ను నియమించింది. యాదాద్రి, భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ల నిర్మాణంతో పాటు చత్తీస్గఢ్తో చేసుకున్న పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లలో అవకతవకలపై సైతం విచారణ ప్రారంభించింది. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టనున్నారు. వీటికి సంబంధించిన సాక్ష్యాలు, అవగాహన ఉన్న వివరాలు ఎవరికైనా తెలిస్తే తమకు పది రోజుల్లో తెలియజేయాలని బహిరంగ ప్రకటనలో పేర్కొన్నారు. 2014లో బహిరంగ పోటీ బిడ్డింగ్ కు సంబంధించిన నియమాలను అనుసరించకుండా నామినేషన్ ప్రాతిపదికన చత్తీస్‌గఢ్ డిస్కమ్స్ నుంచి విద్యుత్ కొనుగోలుపై అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన వివరాలుంటే తెలియజేయాలని బహిరంగ ప్రకటనలో కోరింది. అలాగే భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో సూపర్ క్రిటికల్ టెక్నాలజీ కాకుండా సూపర్ సబ్ క్రిటికల్ టెక్నాలజీ వినియోగించడంపైనా విచారణ చేపట్టనుంది. రెండేళ్లలో పూర్తి కావాల్సిన నిర్మాణానికి 7 ఏళ్లు తీసుకోవడంపై వివరాలు ఇవ్వాలని కమిషన్ కోరింది. డిస్కంలపై భారం పడేలా బొగ్గు గనులకు దూరంగా యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌ను దామరచర్లలో నిర్మించడానికి కారణాలు తెలపాలని కోరింది. బహిరంగ పోటీ బిడ్డింగ్ ప్రక్రియను పాటించకుండా, నామినేషన్ ప్రాతిపదికన కాంట్రాక్టు సంస్థలతో ఒప్పందం కుదుర్చుకోవడంపై సాక్ష్యాలు ఉంటే తెలపాలని పేర్కొంది. కరెంట్ కొనుగోలులో అవకతవకలు, బిడ్డింగ్ ప్రక్రియకు సంబంధించిన ఆధారాలుంటే మెయిల్ చేయాలని కమిషన్ కోరింది. లేదా బీఆర్కే భవన్‌కు పోస్టు ద్వారా కూడా పంపవచ్చని సూచించింది. విద్యుత్ ఉద్యోగులు సైతం బహిరంగ విచారణలో పాల్గొని తమ వద్ద ఉన్న సమాచారాన్నిఅంద జేయవచ్చని ప్రకటనలో తెలిపారు.

# బాధ్యతరాహిత్యంగా సర్కారు

- ఆరు గ్యారెంటీలు ఎక్కడ?
- ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితే లేదు
- ప్రస్తుత పరిస్థితికి బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ కారణమే..
- ఖర్గేకు అసలు ఆలోచన ఉందా?
- 10 కేజీల రేషన్ ఇస్తామంటారా?
- బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతరాహిత్యంగా వ్యవహరిస్తోందని, ఆరు గ్యారెంటీలు అసాధ్యమైన హామీలని మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ''రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో డబ్బు లేదు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితులు ఉన్నాయి. రైతుల రుణమాఫీకి రూ.32వేల కోట్లు కావాలి. అది సాధ్యమయ్యే పనేనా?''అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలోనే రైతు సమస్యలు మొదలయ్యాయని, రైతులు నష్టపోవడానికి రెండు ప్రభుత్వాల తప్పిదాలు ఉన్నాయని అన్నారు. కేంద్రంలో అధికారంలోకి వస్తే 5 కేజీలు కాదు.. 10 కేజీల బియ్యం ఇస్తామంటూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖర్గే ఆలోచన లేకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.

### ఆరు గ్యారెంటీలు కాదు.. ఆరు మోసాలు: బూర నర్సయ్య గౌడ్

అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలు ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక ఆరు మోసాలు చేస్తోందని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ విమర్శించారు. కార్పొరేషన్ పేరు మీద రైతులను మరోసారి మోసం చేసేందుకు సీఎం రేవంత్ ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రైతు రుణమాఫీ చేస్తారా చేయాణ అనేది రైతులకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులకు పంట బోనస్ రూ.7,500 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రైతులకు ఇచ్చిన హామీల అమలుకు సంఘటితమైన ఉద్యమాలు చేస్తామన్నారు.

# పండితుల అప్‌గ్రేడేషన్ చేయాలి

- హైకోర్టు టెట్ నుంచి మినహాయింపు ఇచ్చింది
- ఈసీ అనుమతి తీసుకుని వేగవంతం చేయాలి
- రాష్ట్రీయ పండిత పరిషత్ నేతల డిమాండ్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



పండితుల పోస్టులు పండితులకేనని హైకోర్టు తీర్పునివ్వడంతో పాటు గ్రేడ్ 2 పండుతులకు టెట్ నుంచి మినహాయింపు ఇస్తూ తీర్పును వెలువరించిందని, కావున పెండింగ్ లో ఉన్న పండితుల అప్ గ్రేడేషన్ ప్రక్రియను ఈసీ అనుమతి తీసుకుని వేగవంతంగా చేయాలని రాష్ట్రీయ పండిత పరిషత్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగదీశ్ డిమాండ్ చేశారు. కోర్టు తీర్పుతో పదోన్నతులకు సంబంధించిన అంశంపై ఏర్పడిన ప్రతిష్ఠంభనలు తొలగిపోయాయని ఆయన తెలిపారు. అందుకే ఎన్నికల కమిషన్ నుంచి ప్రత్యేక అనుమతి తీసుకుని పదోన్నతుల షెడ్యూలును వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా పీఆర్సీకి సంబంధించిన అంశంపైనా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ సంఘం పక్షాన బీఆర్ కే భవన్ లో పీఆర్సీ కమిటీకి గురువారం ప్రతిపాదనలు సమర్పించారు. ఈ సందర్భంగా భాషా పండితులకు వేతనంలో జరుగుతున్న నష్టాన్ని వినతి రూపంలో అందజేశారు. భాషా పండితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న భాషా పండితులకు అలవెన్స్ కాకుండా సరైన వేతనాన్ని అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న భాషా పండితులకు వేతన సవరణలో సంపూర్ణ న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఫిట్మెంట్ 40 శాతం ప్రతిపాదించినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ వెల్లడించారు. పీఆర్సీ కమిటీకి వినతి అందించిన వారిలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహులు, రాష్ట్ర కోశాధికారి గిరిజారమణ, ప్రచార కార్యదర్శి లింగం, నాయకులు నర్సింగ్, గురునాథం, హరికృష్ణ, విజయకుమార్, ప్రవీణ్, అజ్మతుల్లా, బలరాం గౌడ్, అబ్దుల్ ఖాదర్, శ్రీరాములు, శ్రీనివాసులు, అమీర్ పాష ఉన్నారు. ఇదిలా ఉండగా సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం బృందం సైతం వేతన సవరణ కమిటీకి వినతి అందజేసింది.

# మూడు సెషన్లలో లాసెట్ పరీక్ష

### అప్లికేషన్లు భారీగా రావడమే కారణం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



టీఎస్ లాసెట్ , పీజీ ఎల్ సెట్ లకు విద్యార్థులు అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకున్నందున మూడు సెషన్లలో ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్నట్టు టీఎస్ లాసెట్ , పీజీ ఎల్ సెట్ 2024 కన్వీనర్ ప్రో . బి .విజయలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు . ఇదివరకు నిర్దేశించిన ప్రకారం జూన్ 6 వ తేదీన రెండు సెషన్ లో నిర్వహించనున్న ఈ పరీక్షను ఇప్పుడు మూడు సెషన్ లలో నిర్వహించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు . టీఎస్ లాసెట్ ( 3 ఏళ్ళ డిగ్రీ కోర్స్ ) పరీక్షను సెషన్ 1 లో ఉదయం 9 నుండి 10 .30 నిమిషాల వరకు ,అలాగే సెషన్ 2 లోమధ్యాహ్నం 12 .30 నుండి 2 .00 గంటలవరకు నిర్వహించనున్నారు .ఇక ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ డిగ్రీ కోర్స్ , టీఎస్ పీజీ ఎల్ సెట్ (ఎల్ఎల్ .ఎం ) కోర్స్ ప్రవేశ పరీక్ష సాయంత్రం 4 .00 నుండి 5 .30 నిమిషాలవరకు ఉంటుందని తెలిపారు . రిజిస్ట్రేషన్ దరఖాస్తులు సమర్పించేందుకు గాను రూ ..2000 అపరాధ రుసుముతో ఈ నెల 20 వతేది చివరి తేదీ అని పేర్కొన్నారు . ఇదివరకు దరఖాస్తులు సమర్పించిన అభ్యర్థులు ఈ నెల 20 నుండి 25 వతేదీలోగా తమ దరఖాస్తులను ఎడిట్ చేసుకోవచ్చని తెలిపారు . మిగతా వివరాలకు https ://lawcet. tsche . ac .in ను సంప్రదించాలని సూచించారు

# విద్యుత్ షాక్‌తో ఎండ్లపల్లిలో యువ రైతు మృతి

**సూర్యాపేట, విశాలభారతి:**



విద్యుత్ షాక్ తో యువ రైతు మృతి చెందిన సంఘటన గురువారం సూర్యాపేట మండలంలోని ఎండ్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు, బాధిత కుటుంభ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన యువ రైతు పత్తి నరేష్ (35) గురువారం సాయంత్రం తన వ్యవసాయ బావి దగ్గరికి వెళ్లి మోటర్ ను ఆన్ చేస్తున్న క్రమంలో అప్పటికే అకాల వర్షం రావడంతో తడిసిన మోటార్ వైరు తగిలి విద్యుత్ షాక్ గురై నరేష్ అక్కడికి అక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. అందరితో ఎంతో కలవడిగా ఉన్న నరేష్ విద్యుత్ షాక్ గురై అకాల మరణం పొందడంతో గ్రామస్తులు కన్నీటి పర్వంతమయ్యారు. విద్యుత్ షాక్ కు గురై మృతి చెందిన నరేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

# మరిపెడలో గాలివాన బీభత్సం

- రూప్ సింగ్ తండాలో లేచిపోయిన ఇంటి పై కప్ప
- పై కప్ప కూలీ గిరిజన మహిళలకు గాయాలు



**మరిపెడ,విశాలభారతి:** మండలంలోని బుధవారం రాత్రి గాలివాన బీభత్సం సృష్టించింది. మండలంలోని చింతలగడ్డతండా గ్రామ పంచాయతీ పరిధిలోని రూప్ సింగ్ తండాలో బానోతు రమేష్. శారదలకు చెందిన ఇంటి రేకులు గాలిదుమారానికి లేచిపోయి ఓ వేపచెట్టుమీద పడ్డాయి. వర్షానికి ఇంట్లో ఉన్న బియ్యం. ధాన్యం. టీవీ, బీరువా, బట్టలు తడిసి ముద్దయ్యాయి. గ్యాస్ పోయి, సీలింగ్ ప్యాన్ విరిగిపోయింది. దీంతో రాత్రి వేళ మొత్తం కుటుంబం వర్షం, చలితో వనికిపోయారు. అదేవిధంగా అదేతండాకు చెందిన అజ్మీర రమేష్, సైదమ్మలకు చెందిన ఇంటి ముందు సిమెంట్ రేకల షెడ్డు లేచిపోయింది. సిమెంట్ రేకులు విరికి వరండాలో నిద్రిస్తున్న రమేష్, సైదమ్మ దంపతులపై పడడంతో సైదమ్మ తలకు తీవ్ర గాయాలయ్యాయి. బాధిత కుటుంబాలను మాజీ సర్పంచ్ పాకనాయక్. రాజు నాయక్ సందర్శించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆధుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# నయా నయీం తీన్మార్ మల్లన్న

## జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఛానల్ పేరుతో బ్లాక్ మెయిలింగ్.. బెదిరింపులకు పాల్పడుతున్న తీన్మార్ మల్లన్న తెలంగాణకు నయా నయింలా తయారయ్యాడని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. గురువారం వరంగల్ ఖమ్మంనల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగు రాకేశ్‌రెడ్డితో కలిసి జనగామలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, పట్టభద్రుల సన్నాహాక సమావేశంలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ అనేక సందర్భాల్లో తీన్మార్ మల్లన్న తనను అనేక రకాల ఇబ్బందులు పెట్టాలని చూశాడని తెలిపారు. ఉన్నత విద్యావంతుడు రాకేశ్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ 'చార్‌సౌబీస్' గాడిని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిలబెట్టిందని విమర్శించారు. అందుకే విద్యావంతులు, మేధావులు ఆలోచించుకొని ఓటు వేయాలని సూచించారు. అధికార పార్టీకి జీహుజూర్ అనే తీన్మార్ మల్లన్న కావాలో.. నిరుద్యోగుల గొంతుకగా ప్రశ్నించే రాకేశ్‌రెడ్డి కావాలో విజ్ఞతతో ఆలోచించాలని పల్లా రాజేశ్వర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎప్పుడు కీలక సమయంలో ఎన్నిక వచ్చినా ప్రజలంతా బీఆర్ఎస్ వైపు నిలబడ్డరని పల్లా అన్నారు. గత ఎన్నికల్లో తనకు వ్యతిరేకంగా 70 మంది పోటీపడ్డారని.. అయినప్పటికీ తనను గెలిపించారని తెలిపారు. ఇప్పుడు కూడా ప్రజలు రాకేశ్ రెడ్డిని ఆశీర్వదిస్తారన్న నమ్మకం ఉందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పింది.. కానీ ఇవ్వలేదని పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. 50 వేల మెగా డీఎస్సీ వేస్తామని చెప్పారు ఏమైందని ప్రశ్నించారు. 10 వేల పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి మభ్యపెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ అసమర్ధ పాలనతో ఇప్పటికే తెలంగాణకు నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంపై నాలుగు సార్లు గులాబీ జెండా ఎగరేశామని పల్లా రాజేశ్వర్‌రెడ్డి గుర్తుచేశారు. మోసకారులను, బ్లాక్‌మెయిలర్లను దూరం పెట్టి విద్యావంతులకు పట్టంగట్టే పరంపర మళ్లీ కొనసాగుతుందని ఆశిస్తున్నానని అన్నారు.



# రాకేష్ రెడ్డి విజయానికి కృషి చేయాలి

- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను పట్టభద్రులకు వివరించాలి

**కోదాడ, విశాలభారతి:** ఈనెల 27న జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని కోదాడ మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి బొల్లం మల్లయ్య యాదవ్, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు కటికం సత్తయ్య గౌడ్ లు అన్నారు. గురువారం కోదాడ బీఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాకేశ్ రెడ్డి గెలుపు కోసం పట్టభద్రులను చైతన్య పర్చాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను యువతలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. శాసనమండలిలో ప్రశ్నించే గొంతుకగా బీఆర్ఎస్ అభ్యర్థి పోరాడుతారన్నారు. యువత అంతా బీఆర్ఎస్ వైపే ఉందన్నారు. విద్యావంతుడు యువకుడు బిఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్ రెడ్డి ని గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. నమోదైన పట్టభద్రుల ఇంటింటికి తిరిగి కలిసి చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ శాసనమండలి ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయ దుందుభి మోగించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల పార్టీ బాధ్యులు, అన్ని స్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# డెంగ్యూ నివారణపై అవగాహన కార్యక్రమాలు

- డాక్టర్ దుర్గా భవాని

**పినపాక, విశాలభారతి :** డెంగ్యూ నివారణపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని డాక్టర్ దుర్గా భవాని తెలిపారు. గురువారం పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో జాతీయ డెంగ్యూ దినోత్సవం, డెంగ్యూ నివారణా అవగాహన ర్యాలీ నిర్వహిచారు. కార్యక్రమంలో డాక్టర్ దుర్గా భవాని మాట్లాడుతూ సమాజ భాగస్వామ్యంతో డెంగ్యూ వ్యాధిని నివారిద్దం అనే నినాదం తో ప్రతి ఒక్కరు ముందుకెళ్ళాలన్నారు. డెంగ్యూ వ్యాధి రాకుండా, దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరూ దోమ తెరలు వాడాలని సూచించారు. రానున్న వర్షాకాలం లో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటి ఆవరణ లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని సూచించారు.

అన్ని ప్రాథమిక కేంద్రాలు, ఉప కేంద్రాలు, పల్లె దవాఖానాల్లో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని నిర్వహించామన్నారు.డెంగ్యూ నివారణలో భాగంగా గ్రామాల్లో పంచా యతీ సిబ్బంది సహకారంతో దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆశ్రమ హాస్టల్ లలో దోమల నివారణ మందులను పిచికారీ చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 12 ఎంపీ సీట్లు బీజేపీకే, నల్గొండలో భారీ మెజారిటీ ఖాయం

## ఈటల రాజేందర్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో యువత ప్రధాని మోదీ పాలన పట్ల ఆకర్షితులయ్యారని మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. పట్టభద్రులు కూడా మోదీ వైపే చూస్తున్నారని, నల్గొండ, ఖమ్మంలో కూడా బీజేపీ హవా సాగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీజేపీకి 12 ఎంపీ సీట్లు వస్తాయని, నల్గొండ ఎంపీ స్థానంలో అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. నల్గొండ బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన నల్గొండ, ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సన్నాహక సమావేశంలో ఈటల పాల్గొని మాట్లాడారు.

సాధ్యం కాని హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఈటల విమర్శించారు. ఆ పార్టీపై అతి తక్కువ సమయంలోనే వ్యతిరేకత వచ్చిందని అన్నారు. హస్తం పార్టీ పాలనలో రాష్ట్రంలో కరవు ఏర్పడిందని, దందాలు, దౌర్జన్యాలు మినహా మరొకటి లేదని మండిపడ్డారు. అబద్ధాల పునాదులపైన కాంగ్రెస్ నిర్మాణమైందని విమర్శించారు. ప్రజలకు నాయకత్వం వహించే సత్తా బీజేపీకే ఉందని, దేశంలో ఎక్కడికి వెళ్లినా మోదీ కావాలి అంటున్నారని తెలిపారు. పట్టుబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమేందర్‌ను గెలిపించాలని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కేసీఆర్ను ఓడించాలని కాంగ్రెస్కు ఓటేశారు తప్ప ఆ పార్టీపై విశ్వాసంతో కాని అభివృద్ధి చేస్తారేమోనని కాదని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. అతి తక్కువ సమయంలోనే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కరే అని విమర్శించారు. కాంగ్రెస్ నేతలపై నమ్మకంతో కాదని అప్పటి పరిస్థితుల వల్ల హస్తం పార్టీకి ఓటేశారని వ్యాఖ్యానించారు. ఆ పార్టీ అధికారంలోకి రాగానే మళ్లీ పంటలు ఎండిపోతున్నాయని, ట్రాన్స్ఫార్మర్లు, నీటి మోటార్లు కాలిపోతున్నాయని విమర్శించారు. బీజేపీకి 400 సీట్లు అని తాము అనడంలేదని, యావత్ దేశం అంటోందని తెలిపారు



# నాగమ్మ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

- బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య

**కోదాడ, విశాలభారతి:** గండెపూరి నాగమ్మ మృతి బాధాకరం అని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య అన్నారు. మునగాల మండల పరిధిలోని తాడ్వాయి గ్రామానికి చెందిన గుండెపూరి నాగమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందడం జరిగింది. గురువారం ఆమె దశదిన కర్మకు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండెపూరి నాగమ్మ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఇటువంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లిశెట్టి వెంకయ్య, కొల వెంకన్న, వల్లోజ్ శీను, యాదగిరి, కుటుంబ సభ్యులు గుండెపూరి రాజ్ కుమార్, వెంకన్న, బంధువులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికలకు సిద్ధం అవ్వండి

- తీన్మార్ మల్లన్నని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య

**అశ్వాపురం, విశాలభారతి:** ఎమ్మెల్సీ ఎన్నికలకు సిద్ధం అవ్వండి. తీన్మార్ మల్లన్నని అత్యధిక మెజారిటీతో గెలిపించాలనీ అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య పిలుపునిచ్చారు. గురువారం నాడు అశ్వాపురం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని అన్నారు. గత పది సంవత్సరాలు కేసీఆర్ అవినీతి పాలన పై రాజీలేని పోరాటం చేసి ప్రశ్నించే గొంతుకుగా నిలిచిన తెలంగాణ మట్టి వాసన తెలిసిన వ్యక్తి తీన్మార్ మల్లన్న,పేదల కోసం కొట్లాడేందుకు ఎవరినైనా ఎదిరించే గుణం ఆయన సొంతం ఎన్నికలలో బిఆర్ఎస్ ఓడిపోవడానికి యూట్యూబ్ చానల్స్ కారణమని బారాస మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొనడంలో వీరి పోరాటం ఎంత ఉందో తెలుస్తోంది అని వారన్నారు. తెలంగాణ జన హృదయాలు గెలిచిన ప్రజానాయకుడు తీన్మార్ మల్లన్న పేదల కష్టాల కోసం పోరాడే జర్నలిస్ట్, నష్టంతో వచ్చిన వారిని చూసి సమస్య తనదన్నట్టుగా స్పందించడం ఆయన నైజం అలాంటి వ్యక్తిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంత ఉందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బట్టిలగుంపు మాజీ సర్పంచ్ బట్టా సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి రమేష్ బాబు, వెంగళ సోమిరెడ్డి, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర యువసేన అధ్యక్షుడు గొల్లపల్లి నరేష్ కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు కోలా శశికాంత్, పర్శిక ఆదినారాయణ, శెట్టిపల్లి రాజశేఖర్, జిమ్మ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా కూటమిలో భాగంగానే ఉంది మమతా బెనర్జీ యూటర్న్!



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ యూటర్న్ తీసుకున్నారు. జాతీయస్థాయిలో భాజపా వ్యతిరేక కూటమిలో టీఎంసీ భాగంగా ఉన్నట్లు స్పష్టంచేశారు. ఇంతకు ముందు తాను చేసిన ప్రకటనను కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారని వివరణ ఇచ్చారు. కేంద్రంలో ఇండియా కూటమి అధికారం చేపడితే, టీఎంసీ బయటి నుంచి మద్దతు ఇస్తుందన్న బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఇప్పుడు యూటర్న్ తీసుకున్నారు. జాతీయస్థాయిలో భాజపా వ్యతిరేక కూటమిలో టీఎంసీ భాగంగా ఉన్నట్లు స్పష్టంచేశారు. పార్టీ అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొన్న మమతా బెనర్జీ బెంగాల్లో మాత్రమే కాంగ్రెస్, సీపీఎంతో పొత్తు లేదన్నారు. నిన్న తాను చేసిన ప్రకటనను కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారని వివరణ ఇచ్చారు. జాతీయ స్థాయిలో భాజపా వ్యతిరేక కూటమిలో తాను భాగస్వామిగా కొనసాగనున్నట్లు తేల్చి చెప్పారు. ఇండియా కూటమిని తానే ఏర్పాటు చేసినట్లు పేర్కొన్న మమత సీపీఎం, కాంగ్రెస్ బెంగాల్ శాఖలు కమలం పార్టీతో చేతులు కలిపాయని ఆరోపించారు. నేను మమతా బెనర్జీని నమ్మను అధిర్ రంజన్ చౌదరి కాంగ్రెస్ నేత, బెంగాల్ పీసీసీ చీఫ్ అధిర్ రంజన్ చౌదరి, తృణమూల్ పార్టీ అధినేత్రి, బెంగాల్ సీఎం మమతా బెనర్జీపై ఇంతకు ముందు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే తాను బయట నుంచి మద్దతు ఇస్తానన్న మమతా బెనర్జీ వ్యాఖ్యలపై మండిపడ్డారు. '' నేను మమతా బెనర్జీని నమ్మను, ఆమె ఇండియా కూటమిని విడిచిపెట్టింది. ఆమె బహుశా బీజేపీ వైపు వెళ్లవచ్చు'' అని వ్యాఖ్యానించారు. మమతా బెనర్జీ అధిర్ రంజన్ చౌదరి మధ్య కొన్ని రోజులుగా వైరం కొనసాగుతోంది.

# ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు

- ఫ్లైయింగ్ స్క్వాడ్ పర్యవేక్షణ కొనసాగించాలి
- జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు



**సూర్యాపేట, విశాలభారతి:** ఈనెల 27వ తేదీన జరగనున్న వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రులపై ఎన్నికకు అలాగే జూన్ 9న జరిగే గ్రూపు 1 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో నోడల్ అధికారులు, తాసిల్దారులు, ఆర్డీవోలు, జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ,జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సిహెచ్ ప్రియాంకతో కలిసి కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై అధికారులకు కలెక్టర్ పలు ఆదేశాలు జారీ చేశారు. శాసనమండలి ఎన్నికలకు 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని పట్టభద్రుల ఎన్నికల నిర్వహణకు 142 జంబో బ్యాలెట్ బాక్సులు శ్రీ సత్య సాయి జిల్లా నుండి తెప్పించడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల గాను సూర్యాపేటలో 31 పోలింగ్ కేంద్రాలు, కోదాడలో 22 పోలింగ్ కేంద్రాలు , హుజూర్నగర్ లో 18 పోలింగ్ కేంద్రాలు మొత్తం 71 పోలింగ్ కేంద్రాలలో అని ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 51,497 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని వెల్లడించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. పోలింగ్ సిబ్బందికి మాస్టర్ ట్రైనర్ల చే సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. జూన్ 9వ తేదీన జరిగే గ్రూప్ 1 పరీక్షలకు జిల్లాలో 40 సెంటర్లలలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. 9,744 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారని కలెక్టర్ తెలిపారు. వీరికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ జిల్లాలో జరిగే గ్రూప్ 1 పరీక్షలకు అన్ని కేంద్రాలలో బందోబస్తుకు పోలీసు సిబ్బందిని కేటాయించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలలోకి మొబైల్ ఫోన్స్ అనుమతి లేదని ,అన్ని కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఆర్టీసీ, విద్యుత్ శాఖ, రోడ్లు భవనాల శాఖ, తమ పూర్తి సహకారం అందించాలన్నారు. పట్టబద్రుల ఎన్నికలలో ఎఫ్ఎస్టిలు పనిచేస్తాయని ఈ ఎన్నికలకు జిల్లా ఫోర్స్ని ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ ఆఫీసర్ వివి అప్పారావు , బ్యాలెట్ బాక్సెస్ నోడల్ ఆఫీసర్ డిపిఓ సురేష్ కుమార్, ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి ,పోస్టల్ బ్యాలెట్ నోడల్ ఆఫీసర్ మత్స్య శాఖ అధికారి రూపేందర్ సింగ్, వెహికల్, ట్రాన్స్పోర్ట్ నోడల్ అధికారి ఆర్టిఓ సురేష్ రెడ్డి ,ఎంసీసీ నోడల్ ఆఫీసర్ డిఎఫ్ఓ వి సతీష్ కుమార్, ఎక్స్పెండిచర్ మానిటరింగ్ నోడల్ ఆఫీసర్ ఎస్ పద్మ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కుందారం గణేష్ చారికి విశ్వ బ్రాహ్మణ సేవా రత్న అవార్డు

**ముషీరాబాద్,విశాల భారతి**: సుదీర్ఘంగా గల్లి నుండి ఢిల్లీ వరకు గత 40 సంవత్సరాలుగా విశ్వబ్రాహ్మణ జాతికి సేవలందిస్తున్న బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి కి విశ్వ బ్రాహ్మణ సేవారత్న అవార్డు వరించింది. గురువారం హైదరాబాద్ రవీంద్రభారతిలో విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాజీ స్పీకర్ మధుసూదనాచారి, వేములవాడ మదన్, త్రిమూర్తుల గౌరీ శంకర్, సంగమేశ్వర రావు, మహాత్మ కృష్ణమాచారి, రవీందర్ చారి, శంకరాచారి, తాటికొండ శ్రీనివాస్ చారి, విశ్వబ్రాహ్మణ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ రాముడు నరసింహాచార్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతికి సేవలందిస్తున్న కుందారం గణేష్ చారి కి విశ్వబ్రాహ్మణ సేవా రత్న అవార్డుతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు అందుకోవడం నాకు మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.



# సబ్ స్టేషన్ ను వదిలేశారు..?

- ప్రహరీ గోడ లేక పొంచి ఉన్న ప్రమాదం
- మనుషులు మూగజీవాల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న విద్యుత్ అధికారులు

**అనంతగిరి విశాలభారతి:** చుట్టుపక్కల గ్రామాలకు విద్యుత్ అందించడం కోసం,అధికారులు అనంతగిరిలో సబ్ స్టేషన్ గత కొన్ని సంవత్సరాల క్రితం ఏర్పాటు చేశారు. అప్పటి నుండి ప్రహరీ గోడ లేక ఎన్నో జీవాలు మృతి చెందిన సంఘటనలు ఉన్నప్పటికీ ఎలాంటి చర్యలు ఇప్పటివరకు తీసుకోకపోవడంపై ప్రజలు అసహన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల కేంద్రంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ కు ప్రహరీ గోడ లేక ప్రమాదం పొంచి ఉందని స్థానికులు చెబుతున్నారు. ఎమ్మార్వో ఆఫీస్ ఆనుకొని ఉండడంతో ఏ ప్రమాదం ఎప్పుడు సంభవిస్తుందోననీ జనాల్లో భయం పట్టుకుంది. మూగజీవాలు కూడా అటుగా మేతలు మేయడానికి వెళుతుంటాయి. ప్రమాదవశాత్తు జరగరానిది జరిగితే బాధ్యులు ఎవరని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రహరీ కూడా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. డిసెంబర్ లో ప్రపోజల్ పంపించాము త్వరలో ప్రహరీ గోడ ఏర్పాటు చేస్తాము. అనంతగిరి విద్యుత్ ఏఈ కీర్తి డిసెంబర్ లో ప్రహరీ గోడకు సంబంధించిన ప్రపోజల్ పంపించాము. సబ్ స్టేషన్ కు కావలసిన వసతులు అన్ని పై అధికారులకు పంపించాము త్వరలో ప్రహరీ గోడను నిర్మిస్తాము.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

GENERAL NEWS
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం,
17.05.2024
హైదరాబాద్



## ఉమ్మడి మిడ్జిల్ మండల
# ఎం జె ఆర్ క్రికెట్ విజేత వేముల

**కల్వకుర్తి విశాల భారతి** బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి జన్మదిన సందర్భంగ మిడ్జిల్ మండల కేంద్రంలో మిడ్జిల్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత ఐదు రోజుల నుండి నిర్వహించిన ఉమ్మడి మండల క్రికెట్ టోర్నమెంట్ లో విజేతగా వేముల క్రికెట్ జట్టు నిలిచింది. ఈ టోర్నమెంట్ లో ఉమ్మడి మండలం నుండి 30 జట్లు పాల్గొన్నాగా ఇందులో మిడ్జిల్ వారియర్స్ టీం వేముల టీం ఫైనల్ కు చేరగా రసవత్తరంగా సాగిన ఫైనల్ మ్యాచ్లో వేముల జట్టు విజేతగా నిలిచింది. విజేతగా నిలిచిన వేముల జట్టుకు ట్రోఫీతో పాటు రూ.20 వేల నగదును అదే విధంగా రన్నర్ ఆఫ్ గా నిలిచిన మిడ్జిల్ వారియర్స్ టీంకు రూ.10 వేలు నగదు, ట్రోఫీని బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు కనీసం ఒక గంట అయినా వ్యాయామం తప్పనిసరిగా చేయాలని అందుకు ఏదో ఒక క్రీడా ఆడడంవల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరిక దారుఢ్యం, రోగాలు దరిచేరకుండా ఉంటాయని ప్రతి ఒక్కరు తమ నిత్యజీవితంలో ఒక గంట పాటు క్రీడలకు వ్యాయామానికి కేటాయించి తమ శారీరక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేముల మాజీ ఎంపీటీసీ చెన్నయ్య, బిజెపి నాయకులు మామిడిమడ భాస్కర్, ప్రభాకర్ గౌడ్, సందీప్ కుమార్, శ్రీను, గోపి, మల్లేష్, క్రీడాకారులు రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వేతనాల చెల్లింపుల పరిశీలనకై ప్రత్యేక అధికారిని నియమించాలి




**వనపర్తి విశాల భారతి** తెలంగాణ రాష్ట్రంలో అసంఘటిత రంగంలో లక్షలాదిమంది కార్మికుల వేతనాల చెల్లింపులో యాజమాన్యాలు తీవ్రమైన శ్రమ దోపిడికి గురి చేస్తున్నాయని వీటిని నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల వేతనాల చెల్లింపుల్లో పరిశీలనకై స్పెషల్ ఐఏఎస్ అధికారిని నియమించి కార్మికుల సంక్షేమానికి పాటుపడాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి సురేష్ డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఈ మధ్యకాలంలో వనపర్తి ఆసుపత్రి కార్మిక యూనియన్ ఏఐటీయూసీ నేత గంధం బాలరాజు అకాల మృతిలో భాగంగా వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ప్రాంగణంలో బాలరాజు సంతాప సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికుల రెండు నెలల బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏఐటియూసి నేతృత్వంలో కార్మికులు ఆసుపత్రి ఎదుట బేటాయించి ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ రంగారావుకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ ..ఆస్పత్రి కార్మికులకు రెండు నెలలుగా వేతనాలు చెల్లించకపోతే జీవనం సాగేది ఎలా అని ప్రశ్నించారు. ఏజెన్సీ అక్రమాలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని విచారణ జరుగుతుందని దీనికి కార్మికులకు న్యాయం జరిగే వరకు అధికారులకు కార్మికులకు పూర్తిగా సహకరిస్తామని కానీ విచారణ పేరుతో కార్మికుల వేతనాలు పెండింగ్ ఉంచడం చేత కార్మికుల తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. బాలరాజు కుటుంబాని ప్రభుత్వ ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి బ్రాంచ్ ఏఐటియుసి యూనియన్ నాయకులు గంధం శ్రీను, నరసింహ, దర్గా స్వామి, కుమార్,మహేష్,షా బాజ్, ఉదయ్,మణికంఠ, ఆనంద్, శ్రీకాంత్, అశోక్, కళావతి,ఇందిరా, శకుంతల తదితరులు పాల్గొన్నారు.




# సెట్ ఫీజును తగ్గించాలని బి ఆర్ ఎస్వీ వినతిపత్రం

**సికింద్రాబాద్, విశాల భారతి :** తెలంగాణ స్టేట్ ఎలిజిబులిటీ టెస్ట్ (TS SET) కన్వీనర్ ప్రొ.నరేష్ రెడ్డికి గురువారం బి ఆర్ ఎస్వీ ఆధ్వర్యంలో పరీక్ష ఫీజును తగ్గించాలని వినతి పత్రం అందజేశారు. పరీక్ష అప్లికేషన్ ఫీజు అధికముగా ఉండడం చేత చెల్లించే స్థోమత లేక చాలా మంది విద్యార్థులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని అన్నారు. వెంటనే పరీక్ష ఫీజును యూజీసీ నెట్ కి ఎంత మొత్తంలో ఫీజు వుందో అలానే మార్చాలని కన్వీనర్ కి సూచించారు. ఈ కార్యక్రమములో బి ఆర్ ఎస్వీ నాయకులు పెద్దమ్మ రమేష్ ,కొంపెల్లి నరేష్ ,కటం శివ ,శ్రీనునాయిక్ పాల్గొన్నారు.





# నేటి నుంచి సీతారామ చంద్రస్వామి బ్రహ్మోత్సవాలు

- **బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం**
- **దేవస్థాన చైర్మన్ పాత్లవత్ హనుమానాయక్**

**కల్వకుర్తి విశాల భారతి** కల్వకుర్తి పట్టణ పరిధిలోని జెపి నగర్ తండాలో వెలసిన శ్రీ సీతారామ చంద్రస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నట్లు ఆలయ చైర్మన్ పాత్లవత్ హనుమాన్ నాయక్ తెలిపారు. ఈనెల 17న శుక్రవారం ఉదయం విగ్నేశ్వర పూజ, పుణ్యావచనం, సాయంత్రం అగ్ని ప్రతిష్ట, గణపతి హోమం, తీర్థ ప్రసాద కార్యక్రమాలు జరగనున్నాయి. ఈనెల 18 శనివారం రోజున శాంతి పాఠం మూల మంత్ర హోమాలు సాయంత్రం రుద్ర హోమం తీర్థ ప్రసాదము నిర్వహించనున్నారు. ఈనెల 19 ఆదివారం రోజున ఉదయం శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.



# జాతీయ డెంగ్యూ దినోత్సవం

- **ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించిన వైద్య సిబ్బంది**

**ధర్పల్లి విశాల భారతి:** ధర్పల్లి మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డెంగ్యూ దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ సెక్రటరీలకు, హెల్త్ సూపర్వైజర్స్, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ సుశాంత్ రెడ్డి, ఎంపీడీవో బాలకృష్ణ పాల్గొని వైద్య సిబ్బందిచే ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం సమావేశంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్. సుశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఎడిస్ దోమ కాటు వల్ల డెంగ్యూ వ్యాధి వ్యాపించే ప్రమాదం ఉంది. కావున దోమలు ఇండ్లలో, ఇంటి పరిసరాల నీటి నిల్వల యందు ఎక్కువగా పెరుగుతాయి. ఎడిస్ దోమలు పగటిపూట కుడతాయి ఇవి చీకటి మరియు చల్లటి ప్రదేశంలో ఎక్కువగా నిల్వ ఉంటాయి.ప్రతి ఇంట్లో వాటర్ ట్యాంకులలో, నీటి కుండీలలో, కూలర్ల లో వారం కంటే నీటి నిలువ ఎక్కువ రోజులు ఉన్నచో అక్కడ దోమలు తయారవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుశాంత్ రెడ్డి,ఎంపీడీవో బాలకృష్ణ, హెల్త్ సూపర్వైజర్ లు రాజేందర్,నిర్మల, వివిధ గ్రామాల పంచాయతీ సెక్రటరీలు, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ

**ఆర్మూర్, విశాల భారతి** ఆర్మూర్ మండలంలోని గోవింద్ పెట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం మామిడిపల్లి వద్ద ఆరోగ్య శాఖ సిబ్బంది జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీని మామిడిపల్లి వీధులలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గోవిందపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ మానస మాట్లాడుతూ రాబోయేది వర్షాకాలం కావున ఇప్పటినుండే ప్రజలకు డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందే విధానము, దోమల వృద్ధి నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో బస్తీ దవాఖాన వైద్యాధికారిని డాక్టర్ ప్రీతి పావని పెర్కిట్ ఎం ఎల్ హెచ్పీ డాక్టర్ యాస్మిన్, హెచ్ ఈ ఓ రవి, ఆరోగ్య కార్యకర్తలు ఆశ కార్యకర్తలు స్టాఫ్ నర్స్ తదితరులు పాల్గొన్నారు.



# డెంగ్యూను నివారిద్దాం

- **డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి**
- **జిల్లా వైద్య అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్**

**వనపర్తి విశాల భారతి:** డెంగ్యూ వ్యాధిని ప్రజల భాగస్వామ్యంతో సంపూర్ణంగా నివారిద్దామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్ అన్నారు. గురువారం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో డెంగ్యూ నివారణ అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటిని ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, నిల్వ నీటితోనే అపరిశుభ్రత వల్ల డెంగ్యూ సంబంధించిన వ్యాధి ప్రబలవుతుందని, ఎప్పటికప్పుడు ఇంట్లో గాని, పెరట్లో గాని శుభ్రతమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్య అధికారి శ్రీనివాస్, వంశీ, కుమారస్వామి, శ్రీనివాస్ జీ, మాస్ మీడియా అధికారి చంద్రయ్య, మధు ,బాలస్వామి, నర్సింగ్ రావు, మహేష్, రవీందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు





# ఎండ దాహార్తిని తీర్చే తాటి ముంజలు

**సైదాపూర్, విశాల భారతి** ఇవి వేసవిలో దొరికే ముఖ్యమైన పండ్లలో ఒకటి. ఇవి చూడటానికి జెల్లీలా,పట్టుకుంటే జారిపోయేంత మృదువుగా ఉంటాయి. తియ్యగా, నోట్లో వేసుకుంటే కరిగిపోయేలా ఉండే వీటి లోపలి భాగంలో నీరు ఉంటుంది.ఈ పండు శరీరానికి కలిగించే చలువ వల్ల దీన్ని 'ఐస్ యాపిల్' అని కూడా అంటారు. ఎండాకాలం ప్రారంభం కాగానే తాటి ముంజలు మార్కెట్లో మనకు దర్శనమిస్తాయి. శరీరాన్ని చల్లబరిచే తాటి ముంజలు ఆరోగ్యానికీ ఎన్నో రకాలుగా మేలు చేస్తాయి.పొట్టు తీయకుండా తినాలి. చాలామంది ముంజల పైన పొట్టులాగా ఉండే పైపొర తీసేసి తింటారు.కానీ ఆ పొట్టులోనే ఎన్నో రకాల పోషకాలుంటాయి.అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అవి చాలా అవసరం. తాటాకులు కాగితం ఉపయోగానికి రాకమునుపు ముఖ్యమైన వ్రాత పరికరం.తాటి పండ్ల నుండి తాండ్ర తయారుచేస్తారు.



# త్రిబుల్ ఆర్ ప్రభంజనం

- **రాహుల్, రేవంత్ రెడ్డి, మల్లురవి విజయ పంట**
- **కాంగ్రెస్ సీనియర్ నేత యెన్నం భూపతిరెడ్డి**

**కల్వకుర్తి విశాల భారతి** తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో గులాబీ పార్టీని తుధ ముట్టించి కాంగ్రెస్ అధికారంలోకి రావడం జరిగిందని జాతీయస్థాయిలో రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో మోడీని ఓడించి కాంగ్రెస్ అధికారంలోకి రావడం సత్యమని నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసిన మల్లు రవి విజయ డంక మోగించడం జరిగి తీరుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత యెన్నం భూపతిరెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ తాను.. తన పార్టీ తప్ప ప్రతిపక్ష నేతలు, ప్రతిపక్ష పార్టీలు ఉండొద్దని కుటిల రాజకీయాలు చేయడం జరిగిందని భూపతి రెడ్డి తెలిపారు. ప్రజలు కేసీఆర్ నైజం గమనించి ఆ పార్టీని కూకటి వేళ్లతో పెకిలించడం జరిగిందని పేర్కొన్నారు. కేసీఆర్, మోడీ దొందు దొందేనని మోడీ నాయకత్వంలో ధనికులు మరింత ధనికులుగా పేదలు మరింత పేదలుగా మారుతున్నారని భూపతిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ పాదయాత్ర రేవంత్ రెడ్డి చరిష్మాతో తెలంగాణలో కాంగ్రెస్ తిరుగులేని మెజారిటీ సాధించిందని తెలిపారు. రేవంత్ రెడ్డి పోరాట పటిమ ఉన్న నాయకుడు తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం గర్వకారణమని, ప్రధానంగా ఉమ్మడి పాలమూరు జిల్లాలోని కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన తమ ప్రాంతవాసి ముఖ్యమంత్రి కావడంతో పాలమూరు సస్యశ్యామలం అవుతుందని, పెండింగ్ ప్రాజెక్టులన్ని పూర్తవుతాయని అన్నారు. నాగర్ కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి లక్షన్నరకు పైగా మెజారిటీతో గెలవడం ఖాయమని భూపతిరెడ్డి తెలిపారు.



# ఆకునూరులో భూసార పరీక్ష మేళ

**సైదాపూర్, విశాల భారతి** మండలంలోని ఆకునూర్ గ్రామంలో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ ఇండియా (బీసీఐ) ఉత్తమ పత్తి యజమాన్య పథకం నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో భూసార పరీక్ష మేళా నిర్వహించడం జరిగింది. సమన్వయకర్త సాయికిరణ్ మాట్లాడుతూ మానవులకు రక్త పరీక్ష ఏ విధంగానో అదే విధంగా నేల తల్లికి కూడా మట్టి పరీక్ష అంతే ముఖ్యం అని కాబట్టి రైతుల భూసార పరీక్షలు నిర్వహించుకుని నేల ఆరోగ్య స్థితి ఏ విధంగా ఉందో తెలుసుకోవాలని అన్నారు. ఇందులో భాగంగా నేలలో ఉన్న నత్రజని భాస్వరం పొటాషియం వంటి స్థూల పోషకాల సామర్థ్యం తెలుసుకొని వాటి ఫలితాల ఆధారంగా సూచించిన మోతాదులో ఎరువులు వాడుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు మరియు బీసీఐ క్షేత్ర సిబ్బంది రమేష్,రజిత, లత పాల్గొన్నారు.



# గోలెం భూషణ్ స్మారక క్రికెట్ టోర్నీ ప్రారంభం

**ధర్పల్లి విశాల భారతి,:** ధర్పల్లి మండలం గోవింద్ పల్లి గ్రామంలో గోలెం భూషణ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధర్పల్లి ఎస్సై విక్రమ్ విచ్చేసి భూషణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై విక్రమ్ మాట్లాడుతూ.. యువకులు ఎటువంటి గొడవలు పడకుండా టోర్నమెంట్ను విజయవంతంగా నిర్వహించుకొని యువకులు విజయం సాధించాలని తెలియజేశారు . గోవింద్ పల్లి గ్రామ యువకులు మాట్లాడుతూ.. ఈ టోర్నమెంట్ ని చుట్టుపక్క గ్రామాల యువకులు ఇట్టి అవకాశాన్ని ఉపయోగించోకోవలని ఈ టోర్నమెంట్ లో పాల్గొనడానికి గ్రూపుకు 1500 ఎంట్రీ ఫీజు ఉంటుందని టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి గా 15000 నగదు అందజేస్తామని, రన్నర్ కి 7000 నగదును అందజేస్తామని తెలియజేశారు. ఈ టోర్నమెంట్లో పోటీలో పాల్గొనేవారు. సెల్ 8333834120 కి ఫోన్ చేసి మీ జట్టు యొక్క పేరును నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు గోలెం ఆశన్న,శ్రావణ్,అజయ్,నితిన్,శివ,దొడ్డేనుక రవి,సుభాష్ చందర్, శ్రీనివాస్,ప్రసాద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## లంబాడిపల్లె రెడ్డి సంఘం
# అధ్యక్షుడిగా మధుసూదన్ రెడ్డి

**చిగురుమామిడి, విశాల భారతి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లంబాడిపల్లె గ్రామ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా నల్లాల మధుసూదన్ రెడ్డిని ఎన్నుకున్నారు. లంబాడిపల్లెలో రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు సమావేశం ఏర్పాటు చేసుకొని నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా మధుసూదన్ రెడ్డిని, ప్రధాన కార్యదర్శిగా మోరపెల్లి సంపత్ రెడ్డిని, ఉపాధ్యక్షులుగా హనుమండ్ల కనకారెడ్డిని, అనంతరెడ్డితోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డిని శాలువా కప్పి సంఘ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రెడ్డి కుల బంధువులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. సంఘ సభ్యులు అందరి సహకారంతో సంఘం అభివృద్ధికి ముందుకు వెళ్తానని చెప్పారు. రెడ్డి సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తానని వివరించారు.ఈ సమావేశంలో చిగురుమామిడి మండల రెడ్డి సంఘము ఐక్యవేదిక అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి,పింగిలి సంపత్,కాటం శ్రీనివాస్ రెడ్డి,జంగా రమణారెడ్డి,కాటం రత్నాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## పేరుకు మాత్రమే టెంట్.. గాలి వస్తే అడల్

■ పట్టించుకోని ఏపీవో

**ఇందల్వాయి, విశాల భారతి:** మేలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ కూలీలకు కనీస వసతి కరువైంది. ఇందల్ వాయి మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ పనులు చేస్తూన్న కూలీలకు మండు టెండలో కొంచెము అలసట వేసినప్పుడు కూర్చోడానికి ఉపాధి పనుల వద్ద నీడ కోసం తప్పని సరీ టెంటూ ఏర్పాటు చేయాలనీ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసిన గ్రామీణ ప్రాంతాలలో అవీ ఏవి కనిపించ డం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్రాగటానికి మంచీ నీరును అందుబాటులో ఉంచాలని ప్రభుత్వము ఆదేశాలు జారీ చేసిన ఏ ఒక్క ఫీల్డ్ అసిస్టెంట్ ప్రభుత్వ ఆదేశాలు పాటించడం లేదని పలువురు ఉపాధి హామీ కూలీలు ఆరోపణలు చేస్తున్నారు. జిల్లా స్థాయి అధికారుల నుండి మండల స్థాయి అధికారుల వరకు ఉపాధి హామీ కూలీలా పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు కూలీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండుటెండలో ఎంతో వ్యయప్రయాసను తట్టుకొని పనులు చేస్తూన్న కనీసం రోజుకు రెండు వందల రూపాయలు కూడా రావడం లేదని కొందరు ఉపాధి హామీ కూలీలు ఆరోపణలు చేస్తున్నారు. క్షేత్ర స్థాయిలో ఎంపిడిఓ లు, ఎపిఓ లు సైతం పర్యవేక్షణ కొరవడింది. పంచాయతీ కార్యదర్శులు సైతం ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్ళీ పర్యవేక్షించాలని ఆదేశాలు ఉన్న వాళ్లకు పని ఒత్తిడి వాళ్ల అటువైపు కన్నెత్తి చూడలేని స్థితి లో ఉన్నారనీ సమచారం. ఉపాధి హామీ కూలీలకు సైడ్ మీద ఏదైనా ప్రమాదవ శత్తూ గాయాల బారిన పడిన అక్కడ ఎటువంటి ప్రాథమిక చికిత్సా అందించేందుకు ఎటువంటి కిట్టూ సైతం అందుబాటులో లేదనీ ఉపాధి హామీ కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. పేరుకు మాత్రమే టెంటు గాలి వస్తే అడల్ ఒక చిన్నపాటి గుడ్డను సైతం టెంటు లాగా ఏర్పాటు చేసుకొని కూలీలు సేద తిరుతున్నారని కొందరు కూలీలు విశాల భారతి పత్రికకు వివరించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉపాధి హామీ పథకం లో పనులు నిర్వహిస్తున్నా కూలీల గోడు వినిపించుకోవాలని కోరుతున్నారు. ఇప్పటికైనా ఫీల్డ్ అసస్టెంట్లు పై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు




## పాఠశాలల్లో మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేయాలి

■ పాఠశాలల ప్రారంభానికి అన్ని పనులు పూర్తి కావాలి
■ నాణ్యత ప్రమాణాల్లో ఎక్కడ రాజీ పడొద్దు
■ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**పటాన్ చెరు, విశాల భారతి** అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టవలసిన కనీస మౌలిక వసతులకు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. గురువారం పటాన్ చెరు మండలం కర్దనూర్, ఘనాపూర్, రుద్రారం ప్రభుత్వ పాఠశాలలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లోని వంట గదులు, అంగన్వాడి కేంద్రాలను పరిశీలించారు. ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలతో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం, టాయిలెట్స్, ఎలక్ట్రిసిటీ, పెయింటింగ్, బెంచీలు, గ్రీన్ చాక్ బోర్డు, మేజర్, మైనర్ మరమ్మత్తులు, పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు చేపట్టవలసిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపడుతున్న పనులు నాణ్యతగా ఉండాలన్నారు. నాణ్యత ప్రమాణాల్లో ఎక్కడ రాజీ పడొద్దని సూచించారు. పాఠశాలల్లో మంచి బ్రాండ్ ఉన్న కంపెనీల నాలుగు ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు పెట్టాలని సూచించారు. మరుగుదొడ్లు, టాయిలెట్స్ లలో మంచి టైల్స్ ఏర్పాటు చేయాలని, రన్నింగ్ వాటర్ సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో మిషన్ భగీరథ ద్వారా పిల్లలకు మంచి త్రాగునీరు అందేలా చూడాలన్నారు. పాఠశాల ఆవరణలో పరిశుభ్రత పాటించాలని, చదువుతో పాటు పిల్లలకు ఆటపాటలలో ప్రాధాన్యత ఇవ్వాలని విద్యా శాఖ అధికారులు ఆదేశించారు. రుద్రారం జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో చేపట్టవలసిన పనులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్, పంచాయతీరాజ్ ఈఈ సురేష్, తహశీల్దార్ రంగారావు, ఎంపీడీఓ యాదగిరి, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## సివిల్స్ లో మంచి ర్యాంకులు సాధించవచ్చు..

■ పట్టుదలతో ముందుకు వెళ్లాలి.
■ ఆల్ ఇండియా 27వ ర్యాంకర్ నందాల సాయి కిరణ్.

**ముషీరాబాద్,విశాలభారతి:** సమయ పాలన క్రమశిక్షణ పట్టుదలతో కృషి చేస్తే సివిల్స్ లో మంచి ర్యాంకులు సాధించవచ్చునని ఆల్ ఇండియా 27వ ర్యాంకర్ నందాల సాయి కిరణ్ సివిల్స్ అభ్యర్థులకు సూచించారు. గురువారం ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని విజన్ ఐఏఎస్ అకాడమీలో సివిల్స్ కు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు యుపిఎస్సి ప్రిపరేషన్ సెమినార్ టాపర్స్ టాక్ ను నిర్వహించారు. నందాల సాయి కిరణ్ హాజరై సివిల్స్ అభ్యర్థులకు పలు సూచనలు సలహాలు చేశారు. సివిల్స్ లక్ష్యంగా పెట్టుకొని చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విజన్ ఐఏఎస్ సౌత్ రీజన్ బ్రాంచ్ హెడ్ హారే కృష్ణ సింగ్ ర్యాంకులను ఘనంగా సన్మానించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను ఓడించడం ఖాయం

■ తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్



**సికింద్రాబాద్ విశాల భారతి :** బి ఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రశ్నించె గొంతుకునంటు ఊకదంపుడు వార్తలు చదివిన తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే నోరెందుకో మూగబోయిందని జర్నలిజం ముసుగులో బహుజన వాదిని, నిరుద్యోగ పక్షపాతిని అని చెప్పుకుని తిరిగిన తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ ఎనాడు విద్యార్థి, నిరుద్యోగుల పక్షాన కొట్లాడాలేదనేది అందరికి స్పష్టమైన విషయం అని టీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు భారీ అశోక్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఊసరవెల్లి కూడ సిగ్గు పడేలా పచ్చి అవకాశవాదిలా మల్లన్న ఇన్నిరోజుల ప్రవర్తన విద్యార్థి మేధావులు గమనిస్తూనె ఉన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను మోసం చేసింది అని చెప్పిన మల్లన్న ఈ రోజు కాంగ్రెస్ పార్టీ ఎంత మంది ఉద్యమకారులను ఆదరించిదో చెప్పాలన్నారు. జీవో 46 బాధితులను కాంగ్రెస్ పార్టి మోసం చేస్తుంటె ప్రశ్నించె గొంతుక ఎందుకు మూగపోయిందో చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టి ఇప్పటికైన ఉద్యమకారులను గుర్తుంచి, సామాజిక న్యాయం చేయకపోతె రానున్న రోజుల్లో తమ నుండి అనేక ప్రతిఘటనలు ఏదుర్కోవల్సి వస్తది అని, ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్లన్నను కచ్చితంగా ఓడించి తీరుతామని ఈ సందర్భంగ హెచ్చరించారు.



## ఎన్నికల పై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమీక్ష

**మల్కాజిగిరి, విశాల భారతి** ఎంపీ ఎన్నికల సరళి పై మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. బోయిన్ పల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఈ సమావేశం నిర్వహించగా కార్పొరేటర్లు , మాజీ కార్పొరేటర్ , బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి డివిజన్లో ఉన్న పోలింగ్ బూత్ లలో జరిగిన ఓటింగ్ సరళి, బిఆర్ఎస్ కి పడే ఓట్ల అంచనా చేశారు. మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపొందడం కోసం కృషి చేసిన పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏం బి సి చైర్మన్ నంది కంటి శ్రీధర్, కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి, మేకల సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మలిదశ తెలంగాణ ఉద్యమ నిర్మాత వీరన్న...

■ వర్గ కుల నిర్మూలన యోధుడు మారోజు వీరన్న

**వనపర్తి విశాల భారతి:** వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో వర్గ కుల నిర్మూలన సిద్ధాంతకర్త మారోజు వీరన్న 25 వ వర్ధంతి నీ టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రజా వాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ మాట్లాడుతూ.. వర్గ కుల నిర్మూలన పోరాట సిద్ధాంతకర్త తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరిలూదిన నాయకుడు దళిత బహుజన ఉద్యమ స్ఫూర్తి బహుజన ప్రజాస్వామిక విప్లవ ఉద్యమ సిద్ధాంతకర్త కామ్రేడ్ మారోజు వీరన్న అని అన్నారు. దేశంలో ఉన్న దళిత బహుజన వర్గాలకి స్ఫూర్తిదాయకమైన వ్యక్తి.. కుల సంఘాలు ఏర్పాటు చేసి అస్తిత్వ పోరాటాలకు ఆజ్యం పోశారు కుల వృత్తుల వారు దళిత ఆదివాసీలను సైతం పోరుబాట పట్టించాడు అని అన్నారు. బహుజన శ్రామిక ప్రజల రాజ్యాధికార సాధనలో భాగంగా ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్ట్ పార్టీ స్థాపించి భారతదేశంలో బ్రాహ్మణిజంపై కత్తి దూసి పోరాడే వారిదే ఎర్రజెండ అని ఎలుగెత్తి చాటాడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కవి పండితుడు బూరోజుగిరిరాజా చారి, గంధం నాగరాజు, జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బోయ, రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకుడు కావలి బాలస్వామి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



## పీర్జాదిగూడ పర్వతాపూర్ రోడ్డు పనులు పూర్తి చేయండి

■ విద్యుత్, డ్రైనేజీ, మంచినీటి సమస్యలతో ఇక్కట్లు

**మేడిపల్లి : విశాల భారతి** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోని పలు డివిజన్ లలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి పర్యటించి ప్రజలకు అందుతున్న మౌలిక సదుపాయాలను, ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ రాబోయే వర్షా కాలం దృష్ట్యా ముందస్తు చర్యలలో భాగంగా కార్పొరేషన్ ఏఈతో డ్రైనేజీలు, నూతన డ్రైనేజిల నిర్మాణం, అలాగే ఎలక్ట్రికల్ ఏఈతో కరెంట్ స్థంబాల రీప్లేస్ మెంట్, తదితర అంశాలతో పాటు పీర్జాదిగూడ పర్వతపూర్ కమాన్ రోడ్ విస్తరణ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలను ట్రాఫిక్ సమస్యల నుండి విముక్తులను చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమం లో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు చంద్ర రెడ్డి, అంజిరెడ్డి, బోడిగె కృష్ణ గౌడ్, యాసరం మహేష్, అలవాల దేవేందర్ గౌడ్, కో ఆప్షన్ మెంబర్ జగదీశ్వర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రివిజన్ నిజానికి వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి మాధవన్న

■ గౌని ఐలయ్య, జిల్లా కార్యదర్శి, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ

**బయ్యారం విశాలభారతి:** నక్సల్బరీ స్ఫూర్తితో రివిజనిజానికి వ్యతిరేకంగా కామ్రేడ్ మాధవన్న పోరాడడని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. స్థానిక గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో కామ్రేడ్ మాధవన్న 17వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేద ప్రజల పక్షాన పోరాడుతూ, జిల్లా నాయకుడిగా, ఏరియా నాయకుడిగా, రాష్ట్ర నాయకుడిగా అంచలంచలుగా ఎదిగాడని, ఆదివాసి ప్రజలలో తలలో నాలుకలాగ ఉంటూ వారి సమస్యల పరిష్కారంలో భాగస్వామ్యం అయ్యాడని వారు తెలిపారు. నాలుగు దశాబ్దాల పాటు విప్లవోద్యమంలో విద్యార్థి దశ చనిపోయేంత వరకు కూడా ప్రజల పక్షాన నిలబడి పోరాడిన వ్యక్తి మాధవన్న అని వారు కీర్తించారు. తన విప్లవోద్యమ ప్రయాణంలో ఎన్నో వడిదొడుకులు వచ్చినప్పటికీ నిక్కచ్చిగా విప్లవోద్యమ నాయకుడిగా చివరి వరకు కొనసాగాడని, తోటి సహచరులను హృదయ పూర్వకంగా ప్రేమించే గుణం కలిగిన వ్యక్తని వారు అన్నారు. విప్లవోద్యమ కార్యకర్తలకు ఎంతో ఆదర్శ ప్రాయమని, ఆయన అనుసరించిన బాటలో పయనించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఊకే పద్మ, సొసైటీ మాజీ చైర్మన్, పార్టీ సీనియర్ నాయకులు రామగిరి బిక్షం, పార్టీ జిల్లా నాయకులు పుల్లన్న, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతకాని రాకేష్, పార్టీ గ్రామ నాయకులు ఏనుగుల మురళి, కూనూరి యుగంధర్, కొదుమూరి నాగేశ్వరరావు, భీమ్లా,ఊకే శేషు, నిడికొండ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అబద్ధాల హామీ బట్టబయలవుతుంది

■ ధ్వజమెత్తిన బిఆర్ఎస్ నాయకులు

**వనపర్తి విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో మరో గ్యారంటీ ధాన్యం కొనుగోలుపై బోనస్ మాట మార్చినందుకు నిరసనగా బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యములో అంబేద్కర్ చౌరస్తా నందు రైతులకు మద్దతుగా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ మోసాలు ఒక్కొకటిగా బయట పడుతున్నాయి. ఇప్పటికే రైతులకు రుణ మాఫీ, రైతు బంధు, రైతు భీమా వంటి పథకాలు ఇవ్వకుండా రైతులను హరిగోస పెడుతూ మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లు ఎన్నికలకు ముందు దాన్యంపై క్వింటాలుకు 500 బోనస్ ఇస్తామని కేవలం సన్నా వడ్లకు మాత్రమే ఇస్తామని మెలిక పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ప్రతిగింజ మద్దతు ధరతో కొంటామని.. వరికి 500 బోనస్, మొక్క జొన్నలకు 330, చెరుకుకు 850, పప్పు దాన్యాలపై 300నుండి 500వరకు.. పసుపు,మిరిచికి 800 బోనస్ ఇస్తామని చెప్పి పరిస్థితులపై అధ్యయనం చేయాలి అని కేవలం సన్నాలకే బోనస్ ఇస్తామనడం రైతులను నట్టేట ముంచడమే అని అన్నారు. ఏ ఒక్క గ్యారంటీ అమలు చేయకపోగా రైతులపై కక్ష్య కట్టి వేదించడాని బిఆర్ఎస్ ఖండిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, ప్రధాన కార్యదర్శి ఆవుల రమేష్ తదిరులు పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు బిల్డింగ్ గోడ కూలి ఒకరి మృతి

■ మరో ఇద్దరికి గాయాలు



**పటాన్ చెరు, విశాల భారతి** పటాన్ చెరు నియోజకవర్గం ఐడిఏ బొల్లారం పారిశ్రామికవాడలో బుధవారం అర్ధరాత్రి విషాదం చోటు చేసుకుంది. బిల్డింగ్ గోడ కూలి ఒకరు మృతి చెందారు. వివరాల్లోకి వెళితే.. స్థానిక లక్ష్మి నగర్ కాలనీలో బిల్డింగ్ గోడ కూలి ఒకరి మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. బిల్డింగ్ మూడో అంతస్తు పిట్ట గోడకు ఆనుకుని దిపాకర్ అనే వ్యక్తి ఫోన్ మాట్లాడుతున్నాడు. అయితే ఒక్కసారిగా ఆ పిట్టగోడ కూలి పక్కనే ఉన్న రేకుల ఇళ్లపై పడిపోయాడు దీపాకర్. రేకుల ఇంట్లో నిద్రిస్తున్న భార్యాభర్తల్లో భర్త జయదేవ్ స్పాట్ లోనే మృతి చెందాడు. భార్య సబిత, కొడుకుకి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గాయపడ్డ బాధితులను స్థానిక సంఘ సేవకులు ఆనంద్ కృష్ణారెడ్డి ప్రత్యేక చొరవతో ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.

## భరత్ ప్రసాద్ ను ఆదరించినందుకు కృతజ్ఞతలు

■ వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము



**వనపర్తి విశాల భారతి:** నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికలలో పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలు ఏకతాటిపైకి వచ్చి బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ కు భారీగా ఓట్లు వేయడం ఎంతో శుభ పరిణామమని, ఎన్నికల్లో భరత్ ప్రసాద్ కచ్చితంగా గెలిచి తీరుతారని బిజెపి వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు, మద్దతుదారులు, అభిమానులు మోడీ నాయకత్వాన్ని బలపరిచారని, దేశాన్ని సమర్థవంతంగా పాలించే సత్తా మోడీకి ఉందని ప్రజలు విశ్వసించడం వల్లనే ఇది సాధ్యమైందని అన్నారు. దాదాపు లక్ష మెజార్టీతో గెలుపొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. 400 ఎంపి సీట్ల పిలుపుతో భారత ప్రధాని మోడీ ఇచ్చిన పిలుపుకు తెలంగాణలో భారీ స్పందన లభించిందని అన్నారు. ఇది సమిష్టి కృషి అని కార్యకర్తలు రాత్రింబవళ్లు కష్టపడి పని చేశారని బచ్చు రాము అన్నారు.




## డెంగ్యూ వ్యాధిని తరిమికొడదాం

■ దోమలు పుట్టకుండా కుట్టకుండా చేయాలి

**సూర్యాపేట, విశాలభారతి:** డెంగ్యూ వ్యాధిని తరిమికొడదామని, డెంగ్యూ వ్యాధికి కారణమైన ఎడిస్ దోమ వ్యాప్తి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటచలం అన్నారు. జాతీయ డెంగ్యూ వ్యాధి దినోత్సవం సందర్భంగా గురువారం పాత డిఎంహెచ్ వొ కార్యాలయం వద్ద ఎఎన్ ఎమ్ లతో కలిసి అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలని, ఇంటి చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని, దోమలు నిల్వ వుండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు.దోమలు పుట్టకుండా, దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.
పాత కూలర్లు, టైర్లు, ఖాళీ సీసాలలో దోమలు చేరుతాయి కాబట్టి ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకోవాలని అన్నారు.ఎడిస్ దోమ పగటిపూట కుడుతుందని, దోమ కుట్టడం వలన అకస్మాత్తుగా తీవ్రమైన జ్వరం రావడం, తలనొప్పి, కండరాల నొప్పి వస్తుందని అన్నారు. వ్యాధి సోకిన వారిని దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్లి వైద్యం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాక్సినేషన్ అధికారి డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ నాజియ కీటక జనిత వ్యాధుల నివారణ విభాగం, డెమొ అంజయ్య, ఎఎమ్ వొ మోతీలాల్, శాబుద్దిన్, నర్సయ్య, శ్రీనివాస రాజు, ఎఎన్ ఎమ్ లు పాల్గొన్నారు.



# వేసవిలో ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలి

- చెల్లింపులలో జాప్యం వద్దు
- అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక.

**సూర్యాపేట, విశాలభారతి:** ఉపాధి కూలీలకు వసతులు కల్పించాలని అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక అన్నారు. గురువారం పెన్ పహాడ్ మండలంలోని ముత్యాలమ్మ చెరువు పూడిక పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని సూచించారు. వేసవి దృష్ట్యా పనులు జరిగే ప్రాంతంలో త్రాగునీరు, టెంట్ ఏర్పాటు చేయాలని, నిర్దేశించిన సమయం లోపే పనులు చేపట్టాలని, చేపట్టిన పనుల కొలతలమేరకు చెల్లింపులు జరగాలని, మస్టర్ల పరిశీలన చేసి గ్రూపులు వివరాలు తెలుసుకున్నారు. తదుపరి కూలీలతో మాట్లాడారు. తదుపరి గ్రామంలో మురికి కాలువలను పరిశీలించి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో కాలువలు, రహదారులు శుభ్ర పరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పి.డి. మధుసూదన రాజు, ఎంపీడీఓ వెంకటేశ్వర రావు, ఎంపీవో నరేష్, ఎపివో రవి తదితరులు పాల్గొన్నారు.





# కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ క్రాంతి వల్లూరు

- సీసీ కెమెరాల ద్వారా అనుక్షణం పర్యవేక్షణ
- కౌంటింగ్ కేంద్రం వద్ద నిరంతరం సాయుధ బలగాల పహారా

**పటాన్ చెరు, విశాలభారతి** జహీరాబాద్ పార్లమెంటు నియోజక వర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రశాంత వాతావరణం నడుమ సాఫీగా పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం, కట్టుదిట్టమైన భద్రత నడుమ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం) ను ఓట్ల లెక్కింపు కేంద్రమైన పటాన్ చెరు సమీపంలోని రుద్రారం గీతం యూనివర్సిటీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపరిచిన ఈవీఎం సెక్యూరిటీ లాక్ బుక్ రిజిస్టర్స్ లను, మూడు అంచెల సెక్యూరిటీ ఏర్పాటును సంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు గురువారం పరిశీలించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా లోటుపాట్లకు తావులేకుండా కౌంటింగ్ కేంద్రం వద్ద పకడ్బందీ సెక్యూరిటీ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఐడి కార్డు లేకుండా ఎవరిని అనుమతించవద్దని సిఆర్పిఎఫ్ సెక్యూరిటీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సాయుధ బలగాలతో పహారా ఏర్పాటు, ఎలాంటి అనుమానాలకు తావులేకుండా స్ట్రాంగ్ రూంలతో పాటు వాటి పరిసరాలను అనుక్షణం పరిశీలించేందుకు వీలుగా సీసీ కెమెరాలను అమర్చి, మానిటర్ల ద్వారా పర్యవేక్షణ జరిపిస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ నిషేధాజ్ఞలు అమలులోకి తెస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జూన్ 4న చేపట్టనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది రాకపోకలకు, అభ్యర్థులు, ఏజెంట్ల రాకపోకల కోసం వేర్వేరు మార్గాలతో బారికేడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్, పంచాయతీరాజ్ ఈఈ సురేష్, తహశీల్దార్ రంగారావు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# పిడిఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుట్టినరోజు సందర్భంగా పండ్లు పంపిణీ

**మహబూబాబాద్, విశాలభారతి:** కురవి మండలం బస్టాండ్ సెంటర్ గుడి సెంటర్లో ఉన్నటువంటి యాజకులకు పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డం శ్యాం అన్న పుట్టినరోజు సందర్భంగా పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బానోత్ దేవేందర్ మాట్లాడుతూ పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డం శ్యాం పేద కుటుంబం అయినా విద్యార్థి సంఘాలలో చురుకుగా పాత్ర పోషిస్తూ గ్రామస్థాయి నుండి రాష్టస్థాయి వరకు ఎదిగి విద్యార్థుల కోసం అనునిత్యం రాజీలేని ఉద్యమాలు పోరాటాలు చేస్తూ ముందుకు సాగుతూ పోరాటాలే కాకుండా సహాయపడటంలో ముందుకు సాగుతున్నారని అన్నారు.





# కామ్రేడ్ మాధవన్నకు విప్లవ జోహార్లు

- మాధవ న్న ఆశయాన్ని ముందుకు తీసుకుపోదాం
- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మండల వెంకన్న పిలుపు

**మహబూబాబాద్ విశాలభారతి:** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయం బట్టు అంజయ్య భవనంలో కామ్రేడ్ భోగా శ్రీరాములు (మాధవన్న) 21వ, సంతాప సభ మహబూబాబాద్ పట్టణ కార్యదర్శి కామ్రేడ్ తెల బోయిన లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మండల వెంకన్న మాట్లాడుతూ... గోదావరి లోయ ప్రతిఘటన ఉద్యమంలో కామ్రేడ్ బోగా శ్రీరాములు మాధవన్న త్యాగం గొప్పదని చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయి మొదటి సంతానంగా తన కుటుంబ బాధ్యతలను మోయాల్సిన పరిస్థితిలలో తాను ఖమ్మంలో బీఎస్సీ డిగ్రీ పూర్తిఅయినా వెంటనే ప్రజా విముక్తి కోసం నక్సల్బరీ వసంత మేఘ గర్జనకు ఆకర్షితుడై తన జీవితాన్ని విప్లవోద్యమానికి అంకితం చేశాడు. పాపికొండలు మొదలుకొని, ములుగు, ఏటూరు నాగారం, పస్రా, ఇల్లెందు, నర్సంపేట, మహబూబాబాద్, వరంగల్ ప్రాంతాలలో కీలకమైన బాధ్యతలు తీసుకొని పనిచేశారు. తుది శ్వాస వరకు ప్రజల కోసం పని చేశాడు. ఇల్లందు, ములుగు, నర్సంపేట ఏజెన్సీలో ఆదివాసీలకు వైద్య సేవలు అందించాడు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలవత్ లింగన్న, డివిజన్ నాయకులు కామ్రేడ్ సామా పాపయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పర్వత కోటేష్, నాయకులు తెలబోయిన కృష్ణ, ఎండి కవిత, గుండెల కృష్ణ, మునిత, కల్పన వేణు తదితరులు పాల్గొన్నారు.

# డెంగీని తరిమికోడదాం

**మహబూబాబాద్, విశాలభారతి:** జాతీయ డెంగీ నిర్మూలన దినోత్సవంను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణ ఆరోగ్య కేంద్రం లో ఏర్పాటు చేసిన సమావేశం లో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.కళావతి బాయి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి ప్రజారోగ్యానికి పెను సమస్యగా మారిందని ప్రజలు, ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు కలిసికట్టుగా కృషిచేస్తేనే నియంత్రించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఎందుకంటే, ఇది మానవ ప్రేరేపిత వ్యాధి. దోమల వృద్ధికి అనుకూలమైన పరిస్థితులను మనుషులే సృష్టిస్తు న్నారని అందువల్ల డెంగీ పీడ వదిలిపోవాలంటే దోమల నియంత్రణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, దోమలు వృద్ధి చెందకూడదంటే ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని. పాత టైర్లు, కొబ్బరి చిప్పలు వంటివి ఇంటి చుట్టుపక్కల ఉండకూడదని, ఇంట్లో దోమలు కుట్టకుండా పొడుగు చేతుల చొక్కాలు, ప్యాంట్లు ధరించాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. ఇలాంటి జాగ్రత్తలపై క్షేత్ర స్థాయిలో పనిచేసే వైద్య సిబ్బంది వాడవాడలా విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కీటక జనిత వ్యాధుల నియంత్రణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) నివేదిక ప్రకారం గడిచిన రెండు దశాబ్దాల్లో ప్రపంచవ్యాప్తంగా 52 లక్షల డెంగీ కేసులు నమోదయ్యాయని. ఏటా నలభై వేల మందిదాకా దీని మూలంగా మృత్యువాత పడుతున్నారని,ఆగ్నేయాసియా దేశాల్లో డెంగీ విజృంభణ తీవ్రంగా ఉందని, భారత్ లో దోమలు, ఇతర కీటకాల ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణ కేంద్రం లెక్కల ప్రకారం, గత ఆరు సంవత్సరాల్లో పదకొండు వందల మంది డెంగీ బారిన పడి ప్రాణాలు కోల్పోయారని, ఎనిమిది లక్షలకు పైగా కేసులు నమోదయ్యాయని ఇందులో ఎనిమిది శాతం కేసులు తెలుగు రాష్ట్రాల నుంచి ఉన్నాయని పేరుకొన్నారు. డెంగీ నివారణ, నియంత్రణలో ప్రజలకు భాగ స్వామ్యం కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం ఏడేళ్ల క్రితం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించిందని, ఈ క్రమంలో నే ఏటా మే 16ను జాతీయ డెంగీ నిర్మూలన దినోత్సవంగా జరుపుకోవాలని ఈ సంవత్సరం స్లోగన్ "సమాజం తో భాగస్వామ్యమై డెంగ్యూ ను నివారించుదాం." అని నిర్ణయించిందని ఆయన తెలిపారు. సమావేశంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వర్ రావు, తీగల వేణి వైద్యాధికారి డాక్టర్ రాంబాబు, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విజయ్ కుమార్, బస్తీ దవాఖాన అధికారి డాక్టర్ శివ, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు శుభాకాంక్షలు

- మరిపెడ మండల యువజన నాయకులు
- జరుపుల విజయ్ నాయక్



**మరిపెడ, విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ కార్యకర్తలకు ప్రజలకు నమస్కారం. జరిగినటువంటి పార్లమెంటరీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గారికి మద్దతుగా గత రెండు నెలలుగా హర్నిశలు కష్టపడుతున్న కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమి ప్రకటించేటువంటి మేనిఫెస్టో, పిసిసి ప్రకటించిన మేనిఫెస్టో ను ఈ రెండు నెలలు ప్రజలలో తీసుకెళ్తూ కష్టపడుతున్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలకు మరియు మిత్రపక్షాలైన సిపిఐ, సిపిఎం ,తెలంగాణ జన సమితి, మరియు ఇతర పార్టీ సంఘాలకు, ఇతర సంఘాల నాయకులకు మా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చెబుతున్నాము. మణిపూర్ నుండి ముంబై వరకు కన్యాకుమారి నుండి కాశ్మీర్ ఏదైతే రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తూ ప్రతి ఒక్క సామాన్యుని కష్టాన్ని తెలుసుకుని ఈరోజు పార్లమెంట్ ఎన్నికల్లో మొదటి లిస్టులోనే పోరిక బలరాం నాయక్ పేరును ప్రకటించినందుకు సోనియాగాంధీకి ప్రత్యేక ధన్యవాదములు. అదేవిధంగా ఈ రెండు నెలలు పార్టీ అధిష్టానం మేరకు పార్లమెంట్ స్థాయిలో వివిధ నియోజకవర్గ స్థాయిలో గౌరవ శాసనసభ్యులు, మంత్రులు కార్నర్ మీటింగ్ పెడుతూ అనేక మీటింగ్లను ఏర్పాటు చేస్తూ అప్పటికప్పుడు విషయాలను తెలియజేస్తూ గ్రామ స్థాయి ,మండల స్థాయి, జిల్లా స్థాయి పార్టీ అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆ పార్టీ గెలుపు కోసం హర్నిశలు కష్టపడుతున్న కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, క్యూలైన్లో నిలబడి ఎండను, వానను సైతం లెక్కచేయకుండా పార్టీ గెలుపు కోసం 70శాతం పోలింగ్ వేసినటువంటి మహబూబాబాద్ పార్లమెంట్ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు. అదేవిధంగా కాంగ్రెస్ అనుబంధ సంఘాలైన యువజన కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, NSUI, సేవాదళ్, SC డిపార్ట్మెంట్, ST సెల్, ఎస్సీ సెల్, ఓబీసీ సెల్ ,మహిళా కాంగ్రెస్, ఈ విధంగా అన్ని విధాలుగా కాంగ్రెస్ సంబంధించినటువంటి ప్రొవిజనల్ కాంగ్రెస్, ప్రణాళికను వేస్తూ పార్టీ గెలుపు కోసం కష్టపడి ప్రజలలో మ్యానిఫెస్టోను తీసుకెళ్తూ రాహుల్ గాంధీ చేస్తున్న కష్టాలను తెలియజేస్తూ కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.



# దశ దిన కర్మకు హాజరైన పిచ్చిరెడ్డి

- బానోత్ భావుసింగ్ చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు

**మహబూబాబాద్, విశాలభారతి:** మండలంలోని చోకలతండా గ్రామపంచాయతీ పరిధిలోని మేగ్య తండాకు చెందిన బిఆర్ఎస్ నాయకుడు బాణోత్ నాగేశ్వరరావు తండ్రి బాణోత్ భావుసింగ్ ఇటీవల మరణించారు. వారి దశ దిన కర్మలు నేడు మేగ్యా తండాలో జరుగగా వారి చిత్ర పటం వద్ద పూలతో నివాళులు అర్పించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జురి పిచ్చిరెడ్డి, బిఆర్ఎస్ కురవి మండల అధ్యక్షుడు తోట లాలయ్య, బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, నేరడ మాజీ సర్పంచ్ లునావత్ వీరన్న, బిఆర్ఎస్ యూత్ కురవి మండల అధ్యక్షుడు బాణోత్ రమేష్, బిఆర్ఎస్ నాయకులు గుగులోతు కిషన్, బాణోత్ హర్యా, వీరన్న, బిఆర్ఎస్ యూత్ మండల నాయకులు బాణోత్ గణేష్, గుగులోతు సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# కామ్రేడ్ మాధవన్న, వీరన్నల ఆశయ సాధనకై ఉద్యమిద్దాం

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు శివారపు శ్రీధర్

**కేసముద్రం విశాలభారతి:** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి గోదావరి లోయ ప్రతిఘటన ఉద్యమ దళపతి కామ్రేడ్ బోగా శ్రీరాములు మాధవన్న, దళిత బహుజన శ్రామిక వర్గ విప్లవ నేత కామ్రేడ్ మారోజు వీరన్న ల వర్ధంతి సభను సబ్ డివిజన్ నాయకులు బట్టు నాగేశ్వరరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించిన అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు శివారపు శ్రీధర్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు బట్ట మేకల రాజు, ఐఐటీయూ జిల్లా నాయకులు మిట్ట గడుపుల వెంకన్న, ఐఎఫ్టియు ఏరియా కమిటీ నాయకులు నూకల లింగస్వామి, ఐ ఎఫ్ టి యు కేసముద్రం పట్టణ కార్యదర్శి బండిరాజు, ఉపాధ్యక్షులు సకినాల ఐలయ్య, సహాయ కార్యదర్శి ఎండి జిల్లాని, చందన్ కుమార్ యాదవ్ డి రవి, నరేష్, దూడయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ పాఠశాల పనులు పూర్తి కావాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్,విశాలభారతి:** ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పర్యవేక్షణ పై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లాలో ఎంపిక అయిన అమ్మ ఆదర్శ పాఠశాలలు 438 కాగా అందులో 432 గ్రౌండింగ్ అయ్యాయని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులు ఏ మేరకు పనులు గ్రౌండింగ్ అయ్యాయో తెలుసుకొనుటకు మండలాల వారిగా టీమ్ లు తయారు చేసి రిపోర్ట్ సేకరించాలని అన్నారు. చేపట్టిన పనులన్నీ పాటశాలలు ప్రారంభమునకు ముందుగానే పూర్తి చేయాలని, పనులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ తానేశ్వర్, డి ఈ ఓ రామారావు, ప్లానింగ్ కో ఆర్డినేటర్ పూర్ణ చందర్, మరియు సంబంధిత శాఖల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



# మౌళిక వసతులను పరిశీలించిన రాష్ట్ర స్థాయి ప్రత్యేక పరిశీలకులు

**మహబూబాబాద్, విశాలభారతి:** మండలం లోని గడ్డిగూడెం తండ, మరిపెడ మండలం బాల్య తండ గ్రామ పంచాయతీల యందు EGS పని ప్రదేశాలను సందర్శించడం జరిగింది. అనంతరం మధ్యాహ్నం IDOC కార్యాలయం నందు అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ లెనిన్ వత్సల్ టోప్పో అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మెంబర్ సెక్రటరీ మాట్లాడుతూ "EGS పని ప్రదేశం నందు గ్రామ పంచాయతీ ద్వారా మౌళిక సౌకర్యాలు (నీడ, నీరు, ప్రథమ చికిత్స పెట్టె) కల్పించాలని, అదేవిధముగా ప్రతి కూలీకి రోజుకు 300 రూపాయలు కూలీ పడే విధముగా పని చేయించాలని ఆదేశించారు".
అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ "ప్రతి ఎంపిడిఓ గ్రామ స్థాయిలో MGNREGS parametre లపై ప్రణాళికలు సిద్ధం చేసుకొని కూలీలకు గరిష్ఠ వేతనం పడేలా తగు చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించడం జరిగింది.జడ్.పి. సి.ఇ.ఓ మాట్లాడుతూ,"EGS పని ప్రదేశం నందు పని కొలతలను ముందస్తుగా మార్కింగ్ చేసి, పని చేయించాలని తెలపడం జరిగింది.DPO హరి ప్రసాద్ మాట్లాడుతూ,"EGS నందు నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్ లను పూర్తి స్థాయిలో ఉపయోగములోకి తీసుకురావాలని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో Addl.DRDO శాంతకుమారి, అంబుడ్స్ పర్సన్ ఆదెం,అబేద్ ఖాన్, ఎంపిడిఓ లు, ఎంపీవో లు, ఏపిఓ లు, ఈసీ లు, సాంకేతిక సహాయకులు, DRDA సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తకు, ప్రజలకు ధన్యవాదాలు

- కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బట్టు ఉప్పలయ్య

**కురవి, విశాలభారతి:** పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోరిక బలరాం నాయక్ మీ ఇంట్లో బిడ్డగా బరిలో నిలిచిన పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం నిద్రాహారాలు మాని అహర్నిశలు కష్టపడి గెలుపు కోసం పనిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు, కూటమి నాయకులకు, ఆత్మీయులకు, ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన సన్నిహితులందరికీ నా ప్రత్యేక ధన్యావాదాలు అని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బట్టు ఉప్పలయ్య మాట్లాడుతూ.. మీ కుటుంబంలో ఒకడిగా ఆదరించి స్వాగతించి సహకరించిన ప్రతి ఒక్కరికి జీవితాంతం కాంగ్రెస్ పార్టీ రుణపడి ఉంటుందని అన్నారు. గత రెండు నెలలుగా మీరు పడ్డా కష్టం వృధా కాకుండా ప్రజలంతా ప్రజా పాలనను ఆదరించి మన కాంగ్రెస్ పార్టీ గెలుపును ఖాయం చేశారని ప్రతి కార్యకర్తకు



పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.



# సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్

**మహబూబాబాద్ విశాలభారతి:** హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాటోతు నెహ్రూ నాయక్ తో కలసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు.

# పిఈసిఈటి 2024 దరఖాస్తు గడువు 25 వరకు పెంపు..

- కన్వీనర్ ప్రో.రాజేష్ కుమార్

**సికింద్రాబాద్, విశాల భారతి :** తెలంగాణ ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (టిఈపిఈసిటి ) కు దరఖాస్తు గడువు ఈ 15న ముగియడంతో దానిని ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఈ నెల 25 వరకు పెంచినట్లు కన్వీనర్ ప్రో.రాజేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సెట్ ద్వారా విద్యార్థులు బి.పిఈడి , డి.పిఈడి కోర్సుల్లో ప్రవేశం పొందనున్నారు.



# డబుల్ ఇస్మార్ట్.. మొదటి టీజర్ కు సూపర్ రెస్పాన్స్



పూరి జగన్నాథ్ తన తదుపరి చిత్రం డబుల్ ఇస్మార్ట్ తో బిగ్ సక్సెస్ అందుకోవాలని గట్టిగానే కష్ట పడుతున్నారు. రామ్ పోతినేని హీరోగా నటిస్తున్న ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ టీజర్‌ను అతని పుట్టినరోజు సందర్భంగా విడుదల చేశారు. ఈ టీజర్‌కు అన్ని వర్గాల నుండి విశేష స్పందన లభించింది. తెలుగులోనే కాకుండా, ఇతర భాషల్లో కూడా ఈ టీజర్ ట్రెండింగ్‌లో నంబర్ 1 స్థానంలో నిలిచింది. యూట్యూబ్ తో పాటు ఇతర ప్లాట్‌ఫారమ్‌లపై కూడా ఈ టీజర్ దుమ్ము రేపింది. టీజర్ విడుదలైన కొన్ని గంటల్లోనే 15 మిలియన్లకు పైగా డిజిటల్ వ్యూస్‌ను సాధించింది. పూరి జగన్నాథ్ రామ్‌ను పూర్తిగా డైనమిక్ రోల్‌లో చూపించారు. మాస్ ఆడియెన్స్ టీజర్‌ను చాలా ఇష్టపడ్డారు. టీజర్‌లో సంజయ్ దత్, కావ్య తపర్ పాత్రలను కూడా పరిచయం చేశారు. ఈ యాక్షన్ ప్యాక్డ్ టీజర్ విడుదల తర్వాత సినిమాపై హైప్ మరింత పెరిగింది. ఇస్మార్ట్ శంకర్ సినిమాలో రామ్ పోతినేని మాస్ అవతార్ ప్రేక్షకులను ఏ రేంజ్ లో ఆకట్టుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇక డబుల్ ఇస్మార్ట్ లో ఆ పాత్ర అంతకుమించి అనేలా ఉంటుందట. టీజర్‌లో రామ్ యాక్షన్ సన్నివేశాలు, పవర్‌ఫుల్ డైలాగ్స్ ప్రేక్షకుల మదిలో నిలిచిపోయాయి. పూరి జగన్నాథ్ తన ప్రత్యేక శైలిలో రామ్‌ను మరో సారి మాస్ ప్రేక్షకుల మనసులు గెలిచే విధంగా చూపించారు. ఈ చిత్రంలో సంజయ్ దత్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆయన పాత్ర కూడా ప్రేక్షకుల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. కావ్య థాపర్ హీరోయిన్‌గా కనిపించనున్న ఈ చిత్రం ఆమెకు మంచి బ్రేక్ అందించాలని చిత్రబృందం ఆశిస్తోంది. టీజర్ విడుదల తర్వాత, సినిమా విడుదలపై ప్రేక్షకులలో అంచనాలు మరింత పెరిగాయి. పూరి జగన్నాథ్ దర్శకత్వం, రామ్ పోతినేని నటన ప్రేక్షకులను థియేటర్లకు రప్పించడానికి సిద్ధమయ్యాయి. ఇక డబుల్ ఇస్మార్ట్ టీజర్ ప్రస్తుత ట్రెండ్లను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడింది. టీజర్‌లో చూపించిన యాక్షన్, మ్యూజిక్, సినిమాటోగ్రఫీ అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంది. రామ్ ఫ్యాన్స్, మాస్ ఆడియెన్స్ ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు అని చెప్పవచ్చు. టీజర్‌కు వచ్చిన స్పందనను బట్టి బాక్సాఫీస్ వద్ద తప్పకుండా ఇంపాక్ట్ చూపించే విధంగా ఉంటుందనే కామెంట్స్ వస్తున్నాయి. టీజర్ అనంతరం ఇప్పుడు మేకర్స్ మరింత డోస్ పెంచేలా పాటలను కూడా విడుదల చవ్యనున్నారు. అలాగే డబుల్ ఇస్మార్ట్ సినిమా విడుదలకు ముహూర్తం ఖరారు చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది. ఈ సినిమా మాస్ ప్రేక్షకులకు పక్కా ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందిస్తుందని అందరూ భావిస్తున్నారు.

# 'నింద' టీజర్ రిలీజ్



కాండ్రకోట మిస్టరీ అంటూ యథార్థ సంఘటనల ఆధారంగా 'నింద' అనే చిత్రం రాబోతోంది. వరుణ్ సందేశ్ ఈ చిత్రంలో హీరోగా నటించారు. ది ఫర్వెంట్ ఇండీ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద నిర్మించిన ఈ మూవీని రాజేష్ జగన్నాథం నిర్మించడమే కాకుండా కథ, కథనాన్ని రాసి దర్శకత్వం వహించారు. ఇప్పటికే విడుదల చేసిన టైటిల్ పోస్టర్, ఫస్ట్ లుక్ పోస్టర్ ఆడియెన్స్‌లో ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేసాయి. జాగా ఈ మూవీ టీజర్‌ను విలక్షణ నటుడు నవీన్ చంద్ర విడుదల చేశారు. టీజర్ విడుదల చేసిన అనంతరం చిత్రయూనిట్‌కు ఆల్ ది బెస్ట్ తెలిపారు. టీజర్ బాగుందని టీంను మెచ్చుకున్నారు. 'జీవితంలో కొన్ని సార్లు తప్పని తెలిసినా చేయక తప్పదు'.. అనే డైలాగ్‌తో మొదలైన ఈ టీజర్‌లో ఎన్నో కోణాలున్నాయి. అందమైన ప్రేమ కథ కనిపిస్తోంది. దాంతో పాటుగా మర్డర్, క్రైమ్ మిస్టరీ కూడా ఉన్నట్టుగా కనిపిస్తోంది. ఇక ఈ టీజర్‌లోని విజువల్స్ ఎంతో న్యాచురల్‌గా ఉన్నాయి. మరీ ముఖ్యంగా ఆర్ఆర్ అయితే మూడ్‌కు తగ్గట్టుగా సాగింది. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌ను ఫీల్ అయ్యేలా నేపథ్య సంగీతం సాగింది. ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలోనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతూన్నారు.

# "సత్యభామ" థర్డ్ సింగిల్ 'వెతుకు వెతుకు..' రిలీజ్

'క్వీన్ ఆఫ్ మాసెస్' కాజల్ అగర్వాల్ లీడ్ రోల్ లో నటిస్తున్న సినిమా "సత్యభామ". నవీన్ చంద్ర అమరేందర్ అనే కీలక పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. "మేజర్" చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల రూపొందించారు. "సత్యభామ" సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ రోజు హైదరాబాద్ లో "సత్యభామ" సినిమా మ్యూజికల్ ఈవెనింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ ఈవెంట్ లో థర్డ్ సింగిల్ 'వెతుకు వెతుకు..' పాట రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో గర్ల్స్, బాయ్స్ పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు. మ్యూజిక్ డైరెక్టర్ శ్రీ చరణ్ పాకాల, అండ్ టీమ్ తమ పాటలతో హుషారెత్తించారు. లైవ్ ఆర్కెస్ట్రాలో సింగర్స్ పాడిన సాంగ్స్ ను ఈవెంట్ కు వచ్చిన ఆడియెన్స్ ఎంజాయ్ చేశారు. ఈ మ్యూజికల్ ఈవెంట్ లో స్పెషల్ కాంటెస్ట్ నిర్వహించి విజేతలకు గిఫ్ట్స్ అందజేశారు. ఈ సందర్భంగా హీరోయిన్ కాజల్ అగర్వాల్ మాట్లాడుతూ - "సత్యభామ" మ్యూజికల్ ఈవెనింగ్ ఈవెంట్ జరుపుకోవడం హ్యాపీగా ఉంది. 'వెతుకు వెతుకు..' నా సోలో సాంగ్. ఈ పాట చేస్తున్నప్పుడు ఎంజాయ్ చేశాం. సత్యభామగా నటించడం ఛాలెంజింగ్ గా అనిపించింది. ఇలాంటి క్యారెక్టర్ నా కెరీర్ లో చేయడం తొలిసారి. మా సినిమాలో ఎమోషన్, డ్రామా, పవర్ ఫుల్ నెస్ అన్నీ ఉన్నాయి. "సత్యభామ" మీ అందరికీ నచ్చుతుందని మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను. ఈ సినిమా నా కెరీర్ లో ఓ స్పెషల్ ప్రాజెక్ట్ గా భావిస్తున్నా. సినిమా రిలీజ్ కోసం ఎగ్జైటెడ్ గా ఉన్నాను. నేను బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత చేసిన మూవీ ఇది. ఈ సబ్జెక్ట్ చాలా పర్పస్ ఫుల్ గా, రిలవెంట్ గా అనిపించింది. అమ్మాయిలు తప్పకుండా ఈ మూవీ చూడాలి. అమ్మాయిలు షీ సేఫ్ యాప్ ను ఎలా ఉపయోగించి సేఫ్ గా ఉండాలో మా మూవీలో చూపించాం. ఈ అంశం గురించి సినిమాలో వివరంగా తెలుసుకుంటారు. మన అమ్మాయిలు క్షేమంగా ఉండాలనే పాయింట్ ఈ కథలో నన్ను ఆకట్టుకుంది. మహిళలు కూడా ఎంతో శక్తిమంతులు అని చూపిస్తున్నాం. సత్యభామ క్యారెక్టర్ శక్తి కండబలంతో పాటు బుద్ధిబలంలోనూ ఉంటుంది. సత్యభామ చూసి మీ స్పందన తెలియజేస్తారని ఆశిస్తున్నా. అన్నారు.

# 24న వరల్డ్ వైడ్‌గా 'రాజు యాదవ్'

బుల్లి తెర కమల్ హాసన్‌గా పాపులరైన జబర్దస్త్ ఫేమ్ గెటప్ శ్రీను హోల్సమ్ ఎంటర్ టైనర్ 'రాజు యాదవ్' తో హీరోగా ఆరంగేట్రం చేస్తున్నారు. ఈ చిత్రం ద్వారా కృష్ణమాచారి దర్శకునిగా పరిచయం అవుతున్నారు. సాయి వరుణవి క్రియేషన్స్, చరిష్మా డ్రీమ్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లపై కె. ప్రశాంత్ రెడ్డి, రాజేష్ కల్లెపల్లి సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్, ట్రైలర్, పాటలకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత బన్నీ వాస్ ఏపీ, తెలంగాణలో విడుదల చేయబోతున్నారు. సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ బన్నీ వాస్ బ్యాకింగ్ తో రాజు యాదవ్ చాలా గ్రాండ్ గా విడుదల కాబోతోంది. మే 24న రాజు యాదవ్ విడుదల కానుంది. స్టార్ కంపోజర్ హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ చిత్రానికి అద్భుతమైన ఆల్బమ్ అందించారు. ఇప్పటికే విడుదలైన పాటలకు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది.





# జాన్వీ కపూర్‌కి చుక్కలు చూపించిన సినిమా ఇదే!

సినిమా కోసం హీరోయిన్లు..హీరోలు ఎంతగా కష్టపడతారో చెప్పాల్సిన పనిలేదు. పాత్రల్ని బట్టి కష్టం అనేది ఆధారపడి ఉంటుంది. కొన్నిసినిమాల కోసం ప్రత్యేకంగా ముందే రకరకాల అంశాలపై శిక్షణ తప్పని సరి అవుతుంది. ప్రాజెక్ట్ ప్రారంభం కావడానికి నాలుగైదు నెలలు ముందు నుంచే అవసరమైన ట్రైనింగ్ తీసుకుంటారు. అటుపై ఆ ట్రైనింగ్ అంతా అన్ సెట్స్ లో పెర్ఫార్మెన్స్ చేయాల్సి ఉంటుంది. ఇలా ఎంత కష్టమైనా...కఠినమైనా పడటానికి ఇష్టంతో ఆసక్తి చూపిస్తుంటారు. మధ్యలో డ్రాప్ అవ్వడం అనే ఆలోచన లేకుండా పనిచేస్తుంటారు. తాజాగా జాన్వీకపూర్ నటించిన 'మహి అండ్ మిసెస్ మహీ' కోసం ఆమె ఎంతగా కష్టపడిందో రివీల్ చేసింది. 'ఈ సినిమా కోసం రెండేళ్ల పాటు క్రికెట్ లో ట్రైనింగ్ తీసుకున్నా. దర్శకుడు శరణ్ శర్మ ఏసినిమాలోనైనా నాణ్యత కోరుకుంటారు. క్రికెట్ నేపథ్యం కావడంతో తప్పకుండా క్రికెట్ నేర్చుకోవాల్సిందేనని ఆదేశించారు. ఎలాంటి వీఎఫ్ ఎక్స్ లు వాడను. అంతా నీ మీదనే ఆధారపడి ఉంటుదన్నారు. దీంతో శిక్షణ సమయంలో ఎన్నో దెబ్బలు తగిలాయి. భుజాలు డిస్ లోకేట్ అయ్యాయి. ఆ బాధ భరించలేక సినిమా వదిలేద్దాం అన్న ఆలోచన కూడా వచ్చింది. కానీ నేను క్రికెట్ ఆడగలని ధైర్యాన్ని నింపింది అభిషేక్ నాయర్.. విక్రాంత్ మాసే సర్. వాళ్ల ప్రోత్సాహంతోనే ఆట నేర్చుకోగలిగాను. బాగా పెర్ఫార్మ్ చేయగలిగాను అనుకుంటున్నా. ఇప్పటివరకూ ఏ సినిమా కోస ఇంతగా కష్టపడలేదు. చాలా సినిమాలు చేసాను. కానీ కఠినమైన రోల్ ఏది? అంటే అది ఇదేనని చెప్పగలను. రాత్రి పగలు తేడా లేకుండా పనిచేసిన సినిమా కూడా ఇదే. కష్టమంటే ఎలా ఉంటుందో బాగా అర్థం చేసిన చిత్రం కూడా ఇదే. ఇందులో మహిమ ఆరు నెంబర్ గల జెర్సీ వేసుకుంటుంది. ఏడు నెంబరు తీసుకోవాలనుకున్నాం. కానీ ఆ నెంబర్ కేవలం ధోని కి మాత్రమే అంకితమని ఆ ఛాయిస్ తీసుకోలేదు. ఆరు నా లక్కీ నెంబర్ కూడా. ఈ సినిమాకి ఆ అదృష్టం కూడా కలిసొస్తుందని నమ్ముతున్నా' అని తెలిపింది.



# "పురుషోత్తముడు" టీజర్ లాంచ్

రాజ్ తరుణ్ హీరోగా నటిస్తున్న న్యూ మూవీ పురుషోత్తముడు. ఈ చిత్రాన్ని శ్రీ శ్రీదేవి ప్రొడక్షన్స్ బ్యానర్ పై డా.రమేష్ తేజావత్, ప్రకాష్ తేజావత్ ప్రతిష్టాత్మకంగా భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో హాసిని సుధీర్ హీరోయిన్ గా పరిచయమవుతున్నారు. ఆకతాయి, హమ్ తుమ్ చిత్రాలతో ప్రతిభావంతమైన దర్శకుడిగా పేరు తెచ్చుకున్న రామ్ భీమన పురుషోత్తముడు సినిమాను రూపొందిస్తున్నారు. ప్రకాష్ రాజ్, మురళి శర్మ, రమ్య కృష్ణ, బ్రహ్మానందం, ముకేష్ ఖన్నా వంటి స్టార్ కాస్టింగ్ తో రూపొందిన ఈ సినిమా త్వరలో థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. తాజాగా ఈ చిత్ర టీజర్ ను హైదరాబాద్ లో రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాత ప్రకాష్ తేజావత్ మాట్లాడుతూ పురుషోత్తముడు సినిమా టీజర్ మీకు నచ్చిందనే ఆశిస్తున్నాను. త్వరలో ట్రైలర్ ను కూడా రిలీజ్ చేయబోతున్నాం. మీ అందరి సపోర్ట్ మా చిత్రానికి ఉంటుందని కోరుకుంటున్నా. థియేటర్స్ లో కలుద్దాం. అన్నారు. డైరెక్టర్ వీరశంకర్ మాట్లాడుతూ రామ్ భీమనతో మాట్లాడితే పెద్ద విద్యావేత్తలా అనిపిస్తాడు. పురుషోత్తముడు టీజర్ చూస్తే రామ్ భీమన బీ, సీ సెంటర్స్ ఆడియెన్స్ కు కూడా రీచ్ అయ్యేలా ఈ సినిమాను రూపొందించాడని తెలుస్తోంది. రాజ్ తరుణ్, రామ్ భీమన ఇద్దరి కెరీర్ లకు ఈ సినిమా నెక్ట్ స్టెప్ లాంటి సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నా. అన్నారు. నిర్మాత డా.రమేష్ తేజావత్ మాట్లాడుతూ సినిమా నిర్మించాలని 30 ఏళ్ల కిందట అనుకున్నాను. పురుషోత్తముడు సినిమా కథను దర్శకుడు రామ్ భీమన గారు చెప్పగానే వెంటనే నచ్చి ప్రొడక్షన్ స్టార్ట్ చేశాం. తెరపై నా పేరు ఉంది గానీ నా సోదరుడు ప్రకాష్, నా సతీమణి, పిల్లలు అంతా ప్రొడక్షన్ చూసుకున్నారు. పెద్ద ఆర్టిస్టులను మాట్లాడటం దగ్గర నుంచి అన్నీ పనులు వాళ్లే చేశారు. మా సినిమా వరకు పురుషోత్తముడు అంటే మా డైరెక్టర్ రామ్ భీమన. రాజ్ తరుణ్ గారు బాగా సపోర్ట్ చేశారు. థియేటర్స్ లో మీ ఆదరణ దక్కుతుందని ఆశిస్తున్నాం. త్వరలో రిలీజ్ డేట్ అనౌన్స్ చేస్తాం. అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.